بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్
ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్
Weekly BADAR Qadian

సంపుటి: 9
సంచిక : 14
వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

04 ఏప్రిల్ 2024 క్రీ, శ. 04 షహాదత్ 1403 హి, శ.
24 రమజాన్ 1445 హి,ఖ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوا اسۡتَجِیۡبُوۡا لِلّٰہِ وَلِلرَّسُوۡلِ اِذَا دَعَاکُمۡ لِمَا یُحۡیِیۡکُمۡ (سورۃ الانفال:25)

**అనువాదం: ఓ విశ్వాసులారా! అల్లాహ్ ప్రవక్త మిమ్ములను బ్రతికించుటకు పిలిచినప్పుడు ఉపస్థితులగుడు.**
**( అల్అన్ఫాల్: 25)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِكْ لَنَا فِيْ عُمْرِهٖ وَاَمْرِهٖ

పవిత్ర ఖుర్ఆన్‌లో అన్ని రకాల విద్యలు సమకూర్చబడ్డాయి. ప్రపంచములో గల అన్ని రకాల చెడు సాంప్రదాయాలను, దురాచారాలను రూపుమాపునట్టి సరైన బోధనలు ఇందులో గలవు. ఇది అల్లాహ్ తాలా యొక్క ఎంతో దూరదృష్టి ప్రవీణత, ఆధిక్యత.

## సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.

రసూలే అక్రం సల్లల్లాహు అలైహి వసల్లం సత్కార్యములు ఎంత గొప్పవిగా ఉండేవనగా అల్లాహ్ తాలా వాటిని పొగుడుటకు లేదా వాటి ప్రత్యేకతలను వివరించుటకు ఎలాంటి నూతన పదాలను ఉచ్చరించలేదని పై సూక్తి ద్వారా తెలుస్తుంది. పదాలు లభించేవి. కాని ఉద్దేశపూర్వకముగానే ఉచ్చరించలేదు. అనగా హుజూర్ (స) సత్కార్యముల ప్రాచుర్యం నూతనోత్తేజముల నుండి బాహ్యమైనవి. ఇలాంటి సూక్తి మరే ప్రవక్త విశిష్టతలో అవతరించలేదు. హుజూర్ (స) అంతరంగికములోనే స్వచ్ఛత, స్వాభిమానంలు గలవు. హుజూర్ (స) సత్కార్యములు అల్లాహ్ దృష్టిలో ఎంతో ప్రియమైనవిగా నిలిచెను. అందుకే తదుపరి తరాల వారు కృతజ్ఞత పూర్వకముగా హుజూర్ (స)పై దరూద్ పంపాలని శాశ్వతమైన ఆదేశాన్ని జారి చేసెను. హుజూర్ (స) స్వచ్ఛత, స్థైర్యంను క్షుణ్ణముగా క్రింది నుండి పై వరకు పరిశీలించినచో వారికి సాటి ఎవరు లభించరు. హజ్రత్ మసీహ్ కాలంలో మసీహ్(అ) స్థైర్యం, ఆధ్యాత్మిక స్వచ్ఛత, స్వాభిమానంలు వారి అనుచరులపై ఎలాంటి ప్రభావంను చూపినాయి అని పరిశీలించినచో ఒక ఆటవికుడిని చక్కదిద్దడం ఎంత కష్టమో ప్రతి ఒక్కరికి అర్థమవుతుంది. జీర్ణించుకపోయిన దురలవాట్లను మాన్పించడం ఎంతటి కష్టతరమో అర్థమవుతుంది. కాని మన పరిశుద్ధుడైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పాశవికమైన వేలాది మానవజాతులను కూడ సన్మార్గంలో నడిపించి మహాత్ములుగా తీర్చిదిద్దిరి. అనేకులు తల్లులను, చెల్లలను కూడ గౌరవించే వారు కాదు. అనాథల సంపదను కాజేసేవారు, మృతుల ఆస్థులను కొల్లగొట్టే వారు. అనేకులు నక్షత్రాలను పూజించేవారు, మరికొందరు నాస్తికులుగా ఉండేవారు. మరి కొందరు ప్రకృతిని పూజించేవారు. అరబ్ అనబడే ఆ దీవి అన్ని ధర్మాల సమ్మేళనములకు ప్రతీకగా ఉండేది.

### పవిత్ర ఖుర్ఆన్‌యే పరిపూర్ణ మార్గదర్శకం:-

అన్నిటి కంటే గొప్ప ప్రయోజనమేమనగా పవిత్ర ఖుర్ఆన్‌లో అన్ని రకాల విద్యలు సమకూర్చబడ్డాయి. ప్రపంచములో గల అన్ని రకాల చెడు సాంప్రదాయాలను, దురాచారాలను రూపుమాపునట్టి సరైన బోధనలు ఇందులో గలవు. ఇది అల్లాహ్ తాలా యొక్క ఎంతో దూరదృష్టి ప్రవీణత, ఆధిక్యత.

ఎందుకనగా సంపూర్ణ గ్రంథము అవతరించి సంపూర్ణముగా సంస్కరించవలసి యుండెను. అందుకే దాని అవతరణ సమయంలో అవతరణకు అనుకూలమైనట్టి జబ్బులు కూడ ఉండవలెను. అప్పుడే అన్ని రకాల జబ్బులకు పూర్తి స్థాయిలో చికిత్స అందించబడేది. కావున ఈ దీవిలో అతి పురాతనమైనటువంటి జబ్బులు ఉండేవి. అవి వీరి తరువాత వచ్చు సంతానంలో గాని లేదా రాబోవు తరాలకు సంక్రమించునట్టి వివిద రకాల ఆధ్యాత్మిక జబ్బులు. ఈ కారణం చేతనే పవిత్ర ఖుర్ఆన్ అన్ని శాస్త్రాలను పరిపూర్ణం చేసినది. ఇతర గ్రంథాలు అవతరించునప్పుడు ఇలాంటి జబ్బుల అవసరం, ఇలాంటి పరిపూర్ణ బోధనల ఆవశ్యకత ఏ మాత్రం లేకుండెను.

### నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం గారి వైభవోపేతమైన అద్భుతం:-

మన సంపూర్ణుడైన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుభములు ఎంతగా అవతరించినవనగా ఒకవేళ ఇతర అద్భుతాలన్నింటిని వదిలిపెట్టినను వారు (స) చేసిన సంస్కరణయే ఒక గొప్ప అద్భుతముగా చెప్పుకోవచ్చును. ఒకవేళ ఎవరైన హుజూర్ (స) అవతరించిన సమయంను, ఆ తరువాత వారు (స) పరలోకమును చేరుతున్న సమయంను క్షుణ్ణముగా అద్యయణం చేసినచో వారు(స) చేసిన ఈ సంస్కరణకు వారి ఉనికి ప్రభావమే ఒక గొప్ప అద్భుత కృత్యమని తప్పకుండా స్వీకరించెదరు. వాస్తవానికి ప్రవక్తలందరు గౌరవ ప్రదనీయులే. కాని **జాలిక ఫజులుల్లాహి యూతిహీ మయ్యషాహూ**

(జుమఅ: 5)

ఒకవేళ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించక పోయినచో ప్రవక్తృత్వపు నిదర్శనమును ప్రక్కకు పెట్టుము, అసలు దేవుని అస్థిత్వపు నిదర్శనమే ఇంతటి స్పష్టముగా మనపై బహిర్గతమయ్యేది కాదు. హుజూర్ (స) బోధనల వలనేఅనగా **ఖుల్ హువల్లాహు అహద్, అల్లాహు స్సమద్, లయం యలిద్ వలం యూలద్ వలం యకున్‌ల్లహు కుఫువన్ అహద్.** (ఇఖ్లాస్: 2-5) మనకు ఈ సత్యం తెలిసింది. ఒకవేళ తౌరాత్‌లో ఇలాంటి బోధనలు ఉన్నచో, ఖుర్ఆన్ మజీద్ కేవలం వాటిని విశ్లేషించినచో మరి క్రైస్తవుల ఉనికి ఎందుకు మిగిలి ఉంటుంది?.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ నుండి నీ విజ్ఞానం మేరకు శ్రేష్టతను కోరుకుంటున్నాను. నీ శక్తి సామార్థ్యముల నుండి బలాన్ని కోరుకుంటున్నాను. నీ గొప్ప గొప్ప అనుగ్రహాలను నుండి అనుగ్రహాన్ని కోరుకుం టున్నాను. నీవు శక్తిమంతుడవు, నేను బలహీ నుడను. నీవు సర్వజ్ఞుడవు, నేను అజ్ఞానిని. గోప్యమైన విషయాలను కూడ నీవు ఎరుగు దువు. ఓ నా అల్లాహ్! ఒకవేళ నేను , చేపట్టిన ఈ పని నా కొరకు, నాధర్మమునకు, నా ఉపాదికి, నా వృత్తికి లాభదాయకమైనచో (లేదా ఈ సమయంలోగాని, భవిష్యత్తులో గాని ప్రయోజ నకరమైనచో) నీవే ఆ పనిని విజయవంతము చేయుము, నా కొరకు సులువుగా చేయుము, ఆ పనిలో నాకు శుభములను కల్గించుము, ఒకవేళ ఆ పని నాకు గాని, నా ధర్మమునకు గాని, నా ఉపాదికి గాని, నా వృత్తి రీత్య నష్టమును కల్గించున దైనచో (నేడు లేదా భవిష్యత్తులో నష్టాన్ని కల్గించునదైనచో ) దానిని నా నుండి దూరము చేయుము, ఎక్కడైతే నాకు శ్రేయస్సుకరమో అక్కడే నాకు అనుగ్రహించుము, ఆపై నాకు సంతృప్తిని కల్గించుము. కథకుడు ఇలా తెల్పినాడు: హుజూర్ (స) ఇలా తెల్పినారు: దుఆ చేయుచున్నప్పుడు తలపెట్టునట్టి పని పేరును కూడ ఉచ్చరించగలరు. **(సహీ బుఖారి, సంపుటి 2, కితాబు త్తహోజ్జుద్).**

నేను మీకు తెల్పు సత్యమేమనగా, తల్లి దండ్రులను వదిలి పెట్టిన వారెవ్వరు కూడ శుభములను పొందలేరు. కావున సదుద్దేశంతో, సద్భావనతో పూర్తి వినయ విధేయతలను ప్రదర్శిస్తూ అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స) భోధనలకు అనుగుణముగా నడుచుకొనుటకు సిద్ధముగా ఉండుము. వినక పోయినచో మీఇష్టం. నచ్చుజెప్పడం మా బాధ్యత. **(మల్ఫూజాత్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రయిటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

గత జుమా ప్రసంగంలో ఉహద్ యుద్ధంను గూర్చిన ప్రస్తావన కొనసాగు తుండెను. ఈ క్రమంలోనే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి సంక్షిప్తముగా పేర్కొన్న విషయాన్ని మీ ముందు ప్రస్తావించుతాను.

"మహా ప్రవక్త (స) యొక్క దర్శనాలు మరియు కలలలో కనిపించే రూపకాలు అహదీసులు చదివేవారికి కనిపించకుండాలేవు, దాచబడవు. ఒక సమయంలో మహా ప్రవక్త (స) తన చేతులపై రెండు బంగారు గాజులు ధరించినట్లు ఒక కలలో చూపబడింది. దీని అర్థం ప్రవక్తత్వపు తప్పుడు వాదనలు చేసిన ఇద్దరు అసత్యవంతులు. మరొక సమయంలో మహా ప్రవక్త (స) తన కలలో లేదా దృష్టిలో ఆవులు వధించబడుతున్నట్లు చూశారు. ఈ కల ఉహద్ యుద్ధంలో అమరులైన సహచరులను సూచిస్తుంది.

'మహా ప్రవక్త (స) ముస్లిం సైన్యానికి మూడు జెండాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఔస్ తెగ జెండా ఉసేద్ బిన్ అల్-హుజైర్ రజికు, ఖజ్రాజ్ తెగ జెండాను హుబ్బాబ్ బిన్ మున్జిర్ రజికు మరియు ముహాజిరిన్ జెండా హజ్రత్ అలీ రజికు అప్పగించగాంచారు. ఆ తరువాత, ఈ జెండా హజ్రత్ ముసాబ్ బిన్ ఉమైర్ రజికు ఇవ్వబడింది. తరువాత, అబ్దుల్లా బిన్ ఉమ్మీ మక్తుమ్ రజిను మదీనాలో ఇమామున్-సలాత్‌గా నియమించి, 'అసర్ నమాజ్ చదివించిన తరువాత, మహా ప్రవక్త (స) మదీనా నుండి పెద్ద సంఖ్యలో సహచరులతో బయలుదేరారు.

"బను సలామా మరియు బను హారిసా తెగలు అబ్దుల్లా బిన్ ఉబయ్ యొక్క ద్రోహాన్ని చూసినప్పుడు, వారు కూడా తిరిగి రావాలని అనుకున్నారు. ఈ రెండు తెగలు ముస్లిం సైన్యానికి ఇరువైపులా ఉన్నాయి. అయితే, సర్వశక్తిమంతుడైన అల్లా ఈ రెండు తెగలను పాపం నుండి రక్షించాడు మరియు ఈ రెండు తెగలు తిరిగి రావాలనే ఆలోచనను విడిచిపెట్టాయి.

ఇప్పుడు ముస్లిం సైన్యంలో మిగిలి ఉన్నది 700 మంది సైనికులు మాత్రమే. ఇది ఖురైష్‌ల 3,000 మంది యోధులలో నాలుగింట ఒక వంతు కంటే తక్కువ. ఇంకా, స్వారీలు మరియు యుద్ధ సామగ్రికి సంబంధించి, ఖురైష్‌ల సైన్యంతో పోల్చితే ముస్లిం సైన్యం చాలా బలహీనంగా ఉంది మరియు చాలా తక్కువగా ఉంది. ముస్లిం సైన్యంలో కవచం ధరించిన వంద మంది పురుషులు మరియు రెండు గుర్రాలు మాత్రమే ఉన్నాయి. దీనితో పోల్చి చూస్తే, అవిశ్వాస సైన్యంలో కవచం ధరించిన 700 మంది పురుషులు, 200 గుర్రాలు మరియు 3,000 ఒంటెలు ఉన్నాయి.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇలా అన్నారు: "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్వయం సమృద్ధి గలవాడు, ప్రశంసనీయుడు. మిమ్ములను అల్లాహ్‌కు దగ్గరగా చేయాలనే ఉద్దేశంతోనే నాకు తెలిసిన పనులన్నింటినీ అనుసరించమని నేను మీకు ఆజ్ఞాపించాను మరియు మిమ్మల్ని నరకాగ్నికి దగ్గరగా నెట్టివేసే అన్ని పనుల గురించి నేను మిమ్మల్ని హెచ్చరించాను.

పాలస్తీనియన్ల కోసం ప్రార్థించమని నేను సభ్యులకు నిరంతరం గుర్తు చేస్తున్నాను. కాబట్టి వారి కోసం ప్రార్థించడం కొనసాగించండి. ఇటీవలి రోజుల్లో, పోరాటంలో విరామం ముగిసిన తర్వాత, ఊహించినది ఇప్పుడు జరుగుతోంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం గాజాలోని ప్రతి భాగానికి మునుపటి కంటే ఎక్కువ శక్తితో బాంబులు వేసి దాడి చేస్తోంది. మరింత మంది అమాయక పిల్లలు మరియు పౌరులు బలిదానం చేస్తున్నారు.

హాలండ్‌కు చెందిన గౌరవనీయులైన మసుదా బేగం అక్మల్ సాహిబా మరియు తదుపరి ప్రస్తావన రబ్వాలోని తాలిముల్ ఇస్లాం హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా ఉన్న మాస్టర్ అబ్దుల్ మజీద్ సాహిబ్, జీవిత-భక్తుడు గార్ల పరోక్ష జనాజ ప్రకటన.

**"సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 08 డిసంబర్ 2023 ( 08 ఫతహ్ 1402) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టెలిపోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం" ను (అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ లండన్ పత్రిక సౌజన్యంతో బదర్ పత్రిక ప్రచురిస్తుంది.)**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత జుమా ప్రసంగంలో ఉహద్ యుద్ధంను గూర్చిన ప్రస్తావన కొనసాగు తుండెను. ఈ క్రమంలోనే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి సంక్షిప్తముగా పేర్కొన్న విషయాన్ని మీ ముందు ప్రస్తావించుతాను. వారు రజి ఇలా తెలిపారు:

"యుద్ధభూమి నుండి పారిపోతున్నప్పుడు (అనగా, బద్ర్ యుద్ధం తర్వాత), అవిశ్వాసుల సైన్యం మదీనాపై మరుసటి సంవత్సరం దాడి చేస్తామని మరియు ముస్లింలకు జరిగిన నష్టానికి ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది. అందుకే, ఒక సంవత్సరం తరువాత, వారు మరోసారి మదీనాపై దాడి చేయడానికి పూర్తి సన్నాహాలు చేశారు. మక్కన్ల ఆవేశం ఎలా ఉందో, బద్ర్ యుద్ధం తరువాత, వారు చనిపోయిన వారి గురించి ఎవరూ దుఃఖించకూడదని మరియు వాణిజ్య యాత్రికుల ద్వారా వచ్చే ఆదాయమంతా రాబోయే యుద్ధానికి ఆదా చేయబడుతుందని ప్రకటించారు. చాలా సన్నద్ధత తరువాత, అబూ సుఫ్యాన్ నాయకత్వంలో 3,000 మందికి పైగా సైనికులతో కూడిన సైన్యం మదీనాపై దాడి చేయడానికి బయలుదేరింది. మహా ప్రవక్త (స) సహచరులను నగరంలోనే ఉండి వారితో పోరాడాలా, లేదా నగరం వెలుపలికి వెళ్లాలా అని సంప్రదించారు. హుజూర్ (స) వ్యక్తిగత అభిప్రాయం ఏమిటంటే, శత్రువులే ముందుగా దాడిని ప్రారంభించినచో, వారే బాధ్యులు అవుతారు. అప్పుడు ముస్లింలు తమ నగరంలో ఉంటూ వారిని సులభంగా ఎదుర్కోవచ్చు. అయితే, బద్ర్ యుద్ధంలో పాల్గొనే అవకాశం లేని ముస్లిం యువకులు, తమకు కూడా దైవ మార్గంలో ప్రాణత్యాగం చేసే అవకాశం కలగాలని తహతహలాడుతుండేవారు. మాత్రం తమను ప్రాణత్యాగం చేయకుండ ఎందుకు అడ్డుకుంటున్నారు అని ఆవేదనను వ్యక్త పరిచారు. కావున హుజూర్ (స) వారి సూచనను అంగీకరించారు.

వారితో సంప్రదింపులు జరుపుతున్నప్పుడు, ప్రవక్త (స) తన కలను

వివరించారు. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా అన్నారు: 'నేను కొన్ని ఆవులను కలలో చూశాను మరియు నా కత్తి యొక్క కొన విరిగిపోవడాన్ని కూడా చూశాను. ఈ ఆవులను చంపడం కూడా చూశాను. నేను నా చేతిని బలమైన మరియు సురక్షితమైన కవచంలో ఉంచినట్లు నేను చూశాను మరియు నేను ఒక పొట్టేలుపై ఎక్కించబడ్డాను.' సహచరులు ఇలా విన్నవించుకున్నారు. 'ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! మీరు ఈ కలలను ఎలా అర్థం చేసుకున్నారు?' అందుకు మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా జవాబిచ్చారు, 'ఆవులను వధించడం యొక్క వివరణ ఏమిటంటే, నా సహచరులు కొందరు అమరులవుతారు. కత్తి విరగడం అనేది నా బంధువుల నుండి ఒక ప్రముఖ వ్యక్తి అమరుడు అవుతాడని లేదా ఈ యుద్ధంలో నేను బాధను అనుభవించవచ్చని సూచిస్తుంది. కవచంలో నా చేతిని ఉంచడం అంటే మదీనాలో ఉండడం మనకు మంచిదని నేను భావిస్తున్నాను. ఒక పొట్టేలుపై ఎక్కించబడడం యొక్క భాష్యం ఏమిటంటే, అవిశ్వాసుల సైన్యానికి నాయకుడిపై మనం విజయం సాధిస్తాము, (అంటే, అతను ముస్లింల చేతిలో చంపబడతాడు.)' అని స్పష్టం చేశారు.

ముస్లింలు మదీనాలో ఉండడమే మంచిదని కలలో చూపించినప్పటికి, కల యొక్క అర్థం మహా ప్రవక్త (స) యొక్క వ్యక్తిగత దృక్కోణంపై ఆధారపడి ఉంది మరియు దైవిక ద్యోతకంపై ఆధారపడి లేదు కాబట్టి, హుజూర్ (స) మెజారిటీ అభిప్రాయాన్ని అంగీకరించారు. మరియు బయటికి వెళ్ళి పోరాడాలని నిర్ణయించు కున్నాడు." (దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలమ్, వాల్యూం. 20, పేజీలు. 247-248)

ఈ కలకి సంబంధించి, కలలలో కొన్ని సంకేతాలు మరియు అనుమానాలు ఉన్నాయని గుర్తుంచుకోవాలి.

ఈ కలను గూర్చి ప్రస్తావిస్తూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం , దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి కలల యొక్క రూపకాల గురించి వివరిస్తూ ఇలా పేర్కొన్నారు:

"మహా ప్రవక్త (స) యొక్క దర్శనాలు మరియు కలలలో కనిపించే రూపకాలు అహదీసులు చదివేవారికి కనిపించకుండాలేవు, దాచబడవు. ఒక సమయంలో మహా ప్రవక్త (స) తన చేతులపై రెండు బంగారు గాజులు ధరించినట్లు ఒక కలలో చూపబడింది. దీని అర్థం ప్రవక్తత్వపు తప్పుడు వాదనలు చేసిన ఇద్దరు అసత్యవంతులు. మరొక సమయంలో మహా ప్రవక్త (స) తన కలలో లేదా దృష్టిలో ఆవులు వధించబడుతున్నట్లు చూశారు. ఈ కల ఉహద్ యుద్ధంలో అమరులైన సహచరులను సూచిస్తుంది. ఇలాంటి అనేక ఉదాహరణలు ఇతర ప్రవక్తల దర్శనాలలో కనిపిస్తాయి. వారికి ఏదో చూపించబడినప్పటికీ, వాస్తవానికి, అది వేరొక దానిని సూచిస్తుంది. అందువల్ల, ప్రవక్తల మాటలలో రూపకాలు మరియు అలంకారిక అర్థాలు ఉండడం& అరుదైన విషయమేమి కాదు. (ఇజాలా-ఎ-ఔహామ్, రూహాని ఖజాయిన్, వాల్యూం. 3, పేజి. 133 ఫుట్‌నోట్)

ఏదిఏమైనప్పటికీ, నగరం బయటికి వెళ్ళి పోరాడాలని నిర్ణయం తీసుకున్నప్పుడు, మహా ప్రవక్త (స) సహచరులను సిద్ధం కమ్మని ఆదేశించారు. మరియు హుజూర్ (స) కూడా యుద్ధానికి సిద్ధం కావడం ప్రారంభించారు.

ఆ వివరాలు ఈ విధముగా ఉన్నాయి: మహా ప్రవక్త (స) తన కల ఆధారంగా యుద్ధం చేయడానికి నగరం బయటికి వెళ్లడానికి ఇష్టపడలేదు, కానీ ప్రజలు పదే పదే పట్టుబట్టినప్పుడు మహా ప్రవక్త (స) వారి అభిప్రాయాన్ని అంగీకరించారు. హుజూర్ (స) జుమా నమాజ్‌ను చదివించారు. ఆపై ఇలా హితోపదేశం చేశారు. పూర్తి ధైర్యం మరియు సహనంతో పోరాడాలి. ఒకవేళ వారు సహనంతో వ్యవహరిస్తే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి విజయాన్ని ప్రసాదిస్తాడని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి శుభవార్త అందించారు. ఆ తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రజలను యుద్ధానికి సిద్ధం కండి అని ఆజ్ఞాపించారు. ఈ ఆజ్ఞ వినగానే ప్రజలు ఉప్పొంగిపోయారు. అనంతరం అందరితో కలసి అసర్ నమాజ్ చేశారు. అప్పటి వరకు సమీపంలో ఉన్నవారు కూడ వచ్చి వారితోపాటు గుమిగూడారు. మహా ప్రవక్త (స) హజ్రత్ అబూ బకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజితో కలిసి అతని ఇంటికి వెళ్లారు. వారిద్దరూ మహా ప్రవక్త (స) యొక్క తలపాగాను కట్టి, హుజూర్ (స) కవచాన్ని ధరించడానికి సహాయం చేసారు. ప్రజలు హుజూర్ (స) కోసం ఎదురు చూస్తూ వరుసలలో నిలబడ్డారు. ఆ సమయంలో, హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి మరియు హజ్రత్ ఉసైద్ బిన్ హుజైర్ రజి ప్రజలతో "మీరు మహా ప్రవక్త (స)ను మదీనా నుండి బయటికి వెళ్లి శత్రువులతో పోరాడమని బలవంతం చేయడం వలన వారు తమ అభిప్రాయమునకు భిన్నముగా అంగీకరించారు. కాబట్టి, మీరు ఇప్పటికైన ఈ విషయాన్ని హుజూర్ (స) అభిప్రాయానికే వదిలేయండి. హుజూర్ (స) ఏ ఆదేశం ఇచ్చినా, ఏ అభిప్రాయాన్ని వ్యక్తపర్చినా, అందులో మనకు మేలు జరుగుతుంది. కావున హుజూర్ (స) పట్ల విధేయత చూపుము" అని అన్నారు. అప్పటికే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కవచంను ధరించి భయటికి వచ్చారు. అనగా లోహపు చొక్కాపై మరొక లోహపు చొక్కాను ధరించారు. ఈ కవచాల పేర్లు జాతుల్ ఫుజూల్ మరియు ఫిజ్జా . జాతుల్ ఫుజూల్ అనే కవచంను హజ్రత్ సాద్ బిన్ ఉబదహ్ రజి ప్రవక్త (స) బదర్ యుద్ధానికి బయలుదేరినప్పుడు పంపిన కవచం. ఇదే కవచం, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం మృతి చెందినప్పుడు, ఒక యూదువ్యక్తి వద్ద తాకట్టుగా ఉన్నది. తరువాత కాలంలో హజ్రత్ అబూ బకర్ రజి ఆ కవచాన్ని విడిపించారు. అనగా వారు రజి నగదు మొత్తాన్ని చెల్లించి, కవచాన్ని వెనక్కి తీసుకువచ్చారు. మహా ప్రవక్త (స) తమ ఖడ్గాన్ని తమ భుజానికి ఒక వైపుకు వేలాడదీసారు మరియు తమ విల్లును తమ వీపుకు తగిలించుకున్నారు. మహా ప్రవక్త (స) సక్బ్ అనే తన గుర్రాన్ని ఎక్కి, తమ విల్లును వేలాడదీసి, చేతిలో ఈటెను పట్టుకున్నట్లు ఒక కథనంలో పేర్కొనబడింది. ఏదేమైనా, రెండు విషయాలు జరిగాయి మరియు వేర్వేరు వ్యక్తులు వాటిని చూసే అవకాశం ఉంది. మహా ప్రవక్త (స) తమ ఇంటి నుండి బయటకు వచ్చినప్పుడు, హుజూర్ (స) తన కవచంను మరియు ఆయుధాలను ధరించి వచ్చారు. ఆ సమయంలోనే హజ్రత్ మాలిక్ బిన్ అమర్ రజి నజారి మరణించారని మరియు అతని మృతదేహాన్ని అంత్యక్రియల ప్రార్థనలు చేసే చోట ఉంచారని హుజూర్ (స)కు సమాచారం అందించారు. ప్రవక్త బయలుదేరే ముందు అతని అంత్యక్రియల ప్రార్థనను చదివించారు. ఆ సమయంలో, కొంతమంది దైవ ప్రవక్తతో "ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! మా ఉద్దేశ్యం మీ అభిప్రాయాన్ని వ్యతిరేకించడం లేదా మిమ్మల్ని బలవంతం చేయడం కాదు. కాబట్టి మీరు ఏది ఉత్తమమని భావిస్తున్నారో దాని ప్రకారం నడుచుకోండి" అని విన్నవించుకున్నారు. మరొక కథనంలో, "మీరు యుద్ధం చేయడానికి నగరాన్ని విడిచిపెట్టడానికి ఇష్టపడకపోతే, మేము కూడ ఇక్కడే ఉండగలం" అని వారు పేర్కొన్నారు. అప్పుడు మహా ప్రవక్త (స)ఇలా అన్నారు, "ఒక ప్రవక్త తన కవచాన్ని ధరించిన తర్వాత, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ తన మరియు శత్రువుల మధ్య నిర్ణయం తీసుకునే వరకు దానిని తొలగించడం అనుమతించబడదు."

వేరొక కథనంలో, "అతను పోరాడేంత వరకు " అనే పదాలు ఉపయోగించబడ్డాయి. (అల్-సిరాతుల్-హలబియా, వాల్యూం. 2, దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్, పేజీలు. 298-299)( సుబుల్ అల్-హుదా వా అల్-రషద్ సంపుటి. 4 దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా బెహ్రూత్ పేజి 186)

ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఏర్పాట్లు మరియు సహచరులు తమ తప్పును గ్రహించడంను గురించి, హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా పేర్కొన్నారు: "హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ నివాసానికి వెళ్ళిపోయారు, అక్కడ హుజూర్ (స) హజ్రత్ అబూ బకర్ రజి మరియు హజ్రత్ ఉమర్ రజి సహాయంతో తమ తలపాగను కట్టుకొని, తమ ఆయుధాలను ధరించారు. అల్లాహ్ పేరును ఉచ్చరయికిరిట బయటకు వచ్చారు. అయితే, ఈ సమయంలో, కొంతమంది సహచరుల సలహా కారణంగా, దైవ ప్రవక్త (స) అభిప్రాయానికి వ్యతిరేకంగా వారు తమ స్వంత అభిప్రాయాన్ని నొక్కి చెప్పకూడదని యువకుల బృంధం తమ తప్పును తెలుసుకున్నారు. మరియు వారిలో చాలా మంది ఇప్పుడు పశ్చాత్తాపం వైపు మొగ్గు చూపుతున్నారు. మహా ప్రవక్త తన ఆయుధాలతో, రెట్టింపు కవచాలు, శిరస్త్రాణం మొదలైన వాటిని ధరించి రావడం చూసిన ఈ ప్రజలలో పశ్చాత్తాపం మరింత పెరిగింది. వారు దాదాపు ముక్త కంఠంతో ఇలా విన్నవించుకున్నారు. 'ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! మీ అభిప్రాయంపై మా స్వంత అభిప్రాయాన్ని నొక్కి చెప్పడంలో మేము తప్పు చేసాము. మీరు అత్యంత సముచితంగా భావించే ఏదైనా వ్యూహాన్ని మీరు ఉపయోగించాలి. దేవుడు ఇష్టపడితే, అది చాలా ఆశీర్వదించబడుతుంది. అందుకు మహా ప్రవక్త (స)ఇలా అన్నారు:

"'దేవుని ప్రవక్త ఆయుధాలు ధరించినచో, ఆపై దేవుడు తీర్పు వెలువరించడానికి ముందు వాటిని తీయడం కుదరదు.' కాబట్టి ఇప్పుడు అల్లాహ్ పేరుతో ముందుకు సాగండి మరియు మీరు దృఢంగా ఉన్నచో, అల్లాహ్ తాలా

సహాయ సహకారాలు ఖచ్చితంగా మీకు తోడుగా ఉంటాయి" (సీరత్ ఖాతమున్న బియ్యాన్, పేజీలు. 485–486, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి)

ఈ సంఘటనకు సంబంధించి హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు కూడా ఇలా పేర్కొన్నారు: "ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం బయటికి వస్తున్నప్పుడు, యువకులు తమ హృదయాలలో పశ్చాత్తాపం చెంది, హుజూర్ (స) ఇలా అన్నారు: ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! మీరు ఇచ్చినా సలహా సరైనదే, శత్రువుతో పోరాడేందుకు మనం మదీనాలోనే ఉందాం.' ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం స్పందిస్తూ, 'దేవుని ప్రవక్త తన కవచాన్ని ధరించినప్పుడు, దానిని తీసివేయడు. ఇప్పుడు, ఏమి జరిగినా, మేము ఇంకా ముందుకు వెళ్తాము. మీరు సహనంతో వ్యవహరిస్తే, అల్లాహ్ సహాయం మీకు వస్తుంది" అని అన్నారు (దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలూమ్, వాల్యూం. 20, పేజి. 248)

ఆ విధంగా, ముస్లిం సైన్యం బయలుదేరడానికి సన్నాహాలు జరిగాయి. మహా ప్రవక్త (స) 1,000 మంది సైన్యంతో మదీనా నుండి బయలుదేరారు.

(అస్-సిరా అల్-నబవియా, ఇబ్న్ హిషామ్, వాల్యూం. 3, పేజి. 448)

ఆ సమయంలో, మహా ప్రవక్త (స) మూడు ఈటెలను అడిగారు మరియు వాటికి మూడు జెండాలు కట్టారు. ఔస్ తెగకు చెందిన జెండా ఉసైద్ బిన్ హుజైర్ రజికు ఇవ్వబడింది, ఖజ్రాజ్ తెగ జెండా హుబాబ్ బిన్ ముంజిర్ రజికు ఇవ్వబడింది, మరికొందరు దీనిని సాద్ బిన్ ఉబదహ్ రజికు ఇచ్చారని పేర్కొన్నారు. ముహాజిర్ల పతాకమును హజ్రత్ అలీ రజికు ఇవ్వడం జరిగింది. ఇక మదీనాలో ఉన్న ప్రజలకు నమాజ్ ను చదివించడం కోసం ఇబ్నే మక్తూమ్ రజిను హుజూర్ (స) తమ ప్రతినిధిగా నియమించారు.

ఆ తరువాత, మహా ప్రవక్త (స) తమ గుర్రం సాక్బ్‌పై ఎక్కి, విల్లును తమ మెడపై వేలాడదీసారు మరియు చేతిలో తన ఈటెను పట్టుకున్నారు. ఉహుద్ యుద్ధం రోజున ముస్లింల వద్ద రెండు గుర్రాలు ఉండేవని, ఒక గుర్రం దైవ ప్రవక్త (స)కి చెందినదని, దానికి సాక్బ్ అని పేరు, మరో గుర్రం హజ్రత్ అబూ బుర్దహ్ రజికు చెందినదని, దానికి ములావిహ్ అని పేరు పెట్టారని ఒక కథనంలో పేర్కొనబడింది. మరియు ముస్లింలు తమ ఆయుధాలను కూడా ధరించారు, వీరిలో 100 మంది కవచాలు ధరించారు మరియు ఇద్దరు సాద్‌లు అనగా హజ్రత్ సాద్ బిన్ ముఆజ్ రజి మరియు హజ్రత్ సాద్ బిన్ ఉబాదహ్ రజిలు మహా ప్రవక్త (స) ముందు పరుగెత్తడం ప్రారంభించారు. వారిద్దరూ కవచాలు ధరించారు, మరియు ప్రజలు మహా ప్రవక్త (స)కు కుడి మరియు ఎడమ వైపుల ముందుకు సాగారు.

హుజూర్ (స) సనియా అనే ప్రాంతానికి చేరుకున్నప్పుడు, వారు భారీగా సాయుధాలను కల్గియున్న ఒక సైన్యాన్ని చూశారు. వారి ఆయుధాల చప్పుడు వినిపించసాగింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం "అదేమిటి?" అని అడిగారు. అందుకు సహచరులు, "వీరు అబ్దుల్లా బిన్ ఉబయ్ యొక్క యూదుల సమాఖ్యులు" అని బదులిచ్చారు. "యూదులు ఇస్లాం స్వీకరించారా?" అని ప్రవక్త (స) అడిగారు. వారు లేదు అని సమాధానం ఇచ్చారు. దైవప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా అన్నారు: "విగ్రహారాధకులపై మా పోరాటంలో మేము అవిశ్వాసుల సహాయం తీసుకోము. (సుబుల్ అల్-హుదా వా అల్-రషద్ సంపుటి 4, పేజి 186, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) (అత్వాకుతల్ కుబ్రా, సంపుటి 1, పుట 380, ప్రచురణ దాఆరుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ )

ఈ విషయంను గూర్చి హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా వ్రాశారు: "మహా ప్రవక్త (స) ముస్లిం సైన్యానికి మూడు జెండాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఔస్ తెగ జెండా ఉసేద్ బిన్ అల్-హుజైర్ రజికు, ఖజ్రాజ్ తెగ జెండాను హుబ్బాబ్ బిన్ ముంజిర్ రజికు మరియు ముహాజిరిన్ జెండా హజ్రత్ అలీ రజికు అప్పగించగాంచారు. ఆ తరువాత, ఈ జెండా హజ్రత్ ముసాబ్ బిన్ ఉమైర్ రజికు ఇవ్వబడింది. తరువాత, అబ్దుల్లా బిన్ ఉమ్మీ మక్తుమ్ రజిను మదీనాలో ఇమాముస్-సలాత్‌గా నియమించి, 'అసర్ నమాజ్ చదివించిన తరువాత, మహా ప్రవక్త (స) మదీనా నుండి పెద్ద సంఖ్యలో సహచరులతో బయలుదేరారు. ఔస్ మరియు ఖజ్రాజ్ తెగల అధిపతులు, సాద్ బిన్ ముఅజ్ మరియు సాద్ బిన్ ఉబదహ్ రజిలు, మహా ప్రవక్త (స) గుర్రం ముందు నెమ్మది నెమ్మదిగా పరుగెత్తుకుంటూ ముందుకు సాగారు మరియు మిగిలిన సహచరులు మహా ప్రవక్త (స) యొక్క కుడి, ఎడమ మరియు వెనుక భాగంలో ముందుకు సాగారు. (సిరత్ ఖాతం-ఉ-న్నబియీన్, పేజి. 486, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ) (షరాహ్ జుర్కానీ, సంపుటి. 2, పేజి. 398, ప్రచురణ దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా, బెహ్రూత్)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బయలుదేరిన తరువాత, షేఖైన్ అనే ప్రదేశంకు చేరుకొని హుజూర్ (స) తమ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రదేశం మదీనాకు చెందిన రెండు పర్వతాల ప్రాంతం. ఈ ప్రదేశానికి చేరుకున్న తరువాత, మహా ప్రవక్త (స) తన సైన్యాన్ని తనిఖీ చేసి,15 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న లేదా 14 సంవత్సరాల వయస్సు గల యువకులను వెనక్కి పంపారు. (సిరాతుల్-హలబియా, వాల్యూం.2, పేజి 300, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) (సబీలుల్ హుదా అనువాదం సంపుటి 4, పేజి 175)

ఇమామ్ షాఫీ రహ్మా గారు ఇలా పేర్కొన్నారు. హుజూర్ (స) ముందు ప్రవేశపెట్టిన 14 సంవత్సరాల వయస్సు గల 17 మంది యువకులను హుజూర్ (స) వెనక్కి పంపారు. హుజూర్ (స) ముందు 15 సంవత్సరాల వయస్సు ఉన్న యువకులను ప్రవేశపెట్టగా హుజూర్ (స) వారికి అనుమతి ఇచ్చారు.

పిన్న వయస్సు అని వెనక్కు పంపబడిన యువకులు ఉద్వేగభరితంగా ఉన్నారు మరియు వారి పేర్లు కొన్ని కథనంలో కూడ కనిపిస్తాయి, అవి అబ్దుల్లా బిన్ ఉమర్, జైద్ బిన్ సాబిత్, ఉసామా బిన్ జైద్, జైద్ బిన్ అర్కం, బారా' బిన్ అజీబ్, 'ఉసైద్ బిన్ జుహైర్, అరబా బిన్ ఔస్. , అబూ సయీద్ ఖుద్రీ, ఔస్ బిన్ సాబిత్, సాద్ బిన్ బహీర్, ఇబ్న్ ముఆవియా బజలీ, సైద్ బిన్ హబ్తా (హబ్తా అతని తల్లి పేరు), సాద్ బిన్ ఉకైబ్, జైద్ బిన్ జారియా, జాబిర్ బిన్ అబ్దుల్లా ( ఈ జాబీర్ బిన్ అబ్దుల్లా అహదీస్‌ను చెప్పిన కథకుడు కాదు, అతను మరొకరు. ), రాఫీఅ బిన్ ఖదీజ్ మరియు సమురా బిన్ జుందుబ్.

మహా ప్రవక్త (స)కు రాఫిఅ బిన్ ఖదీజ్‌ను గూర్చి ఇతడు విల్లుకాడు అని చెప్పబడింది. ఫలితముగా అతనికి అనుమతి లభించింది. మొదట అతనికి వెనుదిరిగి వెళ్ళిపోవాలని సూచించడం జరిగింది. అయినప్పటికీ, అతను నైపుణ్యం కలిగిన విల్లుకాడు అని తెలుసుకున్న తరువాత, అతనికి ఉండటానికి అనుమతి మంజూరు చేయబడింది.

దీనిపై సమురా బిన్ జుందుబ్ ఇలా అన్నాడు, "మహా ప్రవక్త (స) రాఫీఅ బిన్ ఖాదీజ్‌కు అనుమతి ఇచ్చారు మరియు నేను రాఫిఅ బిన్ ఖాదీజ్‌ను మల్లయుద్ధంలో ఓడించగలిగినప్పటికీ, నన్ను వెళ్ళిపోవాలని ఆదేశించడం జరిగింది. " మహా ప్రవక్త (స) కు ఈ విషయం తెలియగా, వారు (స) ఒకరినొకరు కుస్తీ చేయమని వారిద్దరినీ ఆదేశించారు. సమూరా మల్లయుద్ధంలో రాఫిఅని ఓడించాడు. ఫలితముగా మహా ప్రవక్త (స) అతనికి కూడా అనుమతినిచ్చారు.

మరొక కథనంలో ఇలా గలదు. మహా ప్రవక్త (స) సైన్యాన్ని పరిశీలించడం ముగించినపుడు మరియు సూర్యుడు అస్తమించినప్పుడు, హజ్రత్ బిలాల్ రజి మగ్రిబ్ ప్రార్థనకు అజాన్ ఇచ్చారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ చదివించారు. ఆ తరువాత, ఇషా నమాజుకు అజాన్ ఇవ్వబడింది మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇషా నమాజ్‌ను కూడ చదివించారు. ఆ రాత్రి షేఖైన్‌లోనే గడిపారు, మరియు రాత్రి సమయంలో కాపలా చేసే బాధ్యత ముహమ్మద్ బిన్ మస్లమహ్ రజికు ఇవ్వబడింది. వీరు 50 మందితో సైన్యం చుట్టు కాపాల కాశారు. ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం ఇలా అన్నారు, "మమ్మల్ని రక్షించడానికి ఎవరు మెలకువగా ఉంటారు (మరో మాటలో చెప్పాలంటే, సైన్యాన్ని మరియు మహా ప్రవక్త (స)ని ఎవరు రక్షిస్తారు)?" మరొక మాటలో చెప్పలాంటే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం దగ్గర ఎవరు ఉంటారు?" భద్రతా ఏర్పాట్లు సరిగ్గా జరిగాయని నిర్ధారించడానికి. అందుకు జక్వాన్ బిన్ అబ్ద్ కైస్ లేచి నిలబడి, తన కవచాన్ని ధరించాడు, తన తోలు ఢాలును పట్టుకున్నాడు. మరియు మహా ప్రవక్త (స) కోసం కాపలాదారుగా నిలిచాడు. అతను ఒక్క క్షణం కూడా ప్రవక్త(స)ను విడిచి వెళ్ళలేదు. మహా ప్రవక్త (స) సెహ్రీ సమయం అనగా ఉదయం వరకు విశ్రాంతి తీసుకున్నారు. (సుబులుల్-హుదా వా అల్-రిషాద్ వాల్యూం. 4 పేజి 187, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

మరొ కథనం ప్రకారం, ఉదయం, దైవదూతలు హజ్రత్ హంజా రజికు స్నానం చేయిస్తున్నట్లు కలలో చూసినట్లు మహా ప్రవక్త (స) చెప్పారు. (సీరతుల్ హల్బియా, సంపుటి 2, పేజి 300, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్)

దీనికి సంబంధించి, హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ సీరత్ ఖాతముస్నబియ్యాన్ (స)లో ఇలా వ్రాశారు: "ఉహుద్ పర్వతం మదీనాకు ఉత్తరాన దాదాపు మూడు మైళ్ల దూరంలో ఉంది. అక్కడ సగం మార్గంలో, షైఖైన్ అనే ప్రదేశానికి

చేరుకున్నప్పుడు, మహా ప్రవక్త ఆగి, ముస్లిం సైన్యాన్ని తనిఖీ చేయమని ఆదేశించారు. జిహాద్‌పై మక్కువతో వెంట వచ్చిన తక్కువ వయస్సుగల వారిని వెనక్కి పంపించారు. అబ్దుల్లా బిన్ ఉమర్, ఉసామాహ్ బిన్ జైద్, అబూ సయీద్ ఖుద్రీ మరియు ఇతరులు తిరిగి వెళ్లిపోయారు. రాఫిఅ బిన్ ఖాదీజ్ ఆ యువకుడి వయస్సు తక్కువే అయినప్పటికీ, అతను ఒక నిపుణుడైన విల్లుకాడు. ఈ నైపుణ్యం కారణంగా, అతని తండ్రి మహా ప్రవక్త(స)ను తన కుమారుడికి జిహాద్‌లో పాల్గొనడానికి అనుమతి ఇవ్వమని సిఫార్సు చేశాడు. మహా ప్రవక్త రాఫిఅ వైపు చూశారు మరియు అతను మరింత బలంగా మరియు పెద్దదిగా కనిపించడానికి ఇతర సైనికుల వలె ఎత్తుగా నిలబడి ఉన్నాడు. మహా ప్రవక్త దయతో ఆయనకు తమతో రావడానికి అనుమతించడంతో అతని వ్యూహం పనిచేసింది. దీనితో, సమురా బిన్ జుందుబ్ అనే పేరుగల మరొక యువకుడు – ఇప్పుడే చెప్పబడినట్లుగా – తిరిగి వెళ్ళిపోవాలని ఆదేశించిన అతని తండ్రి వద్దకు వెళ్లి, 'రాఫీ'అని తీసుకుంటే, నేను రాఫిఅ కంటే బలవంతుడిని, కాబట్టి నన్ను కూడా అనుమతించాలి' అని కోరాడు. అతనిని నేను మల్లయుద్ధంలో జయించగలను.' అని తెలుపగా, అతని తండ్రి అతని చిత్తశుద్ధికి చాలా సంతోషించాడు మరియు అతను తన కొడుకును మహా ప్రవక్త ముందు తీసుకెళ్లి తన కొడుకు కోరికను చెప్పాడు.

చిరునవ్వుతో, మహా ప్రవక్త ఇలా అన్నారు, 'రాఫీ'అ మరియు సమూరాలు మల్లయుద్ధం చేయాలి, తద్వారా మనం ఎవరు బలవంతుడో తెలుసుకోవచ్చు. వారు కుస్తీ పట్టడం ప్రారంభించారు మరియు సమూరా క్షణాల్లోనే రాఫిఅను ఓడించాడు. అందువలన మహా ప్రవక్త (స) దయతో వారితో పాటు సమూరాను అనుమతించారు. ఈ అమాయక యువకుడి హృదయం ఆనందంతో నిండిపోయింది.

ఇప్పుడు సాయంత్రం కావడంతో, బిలాల్ ప్రార్థన కోసం పిలుపునిచ్చాడు మరియు సహచరులందరూ మహాప్రవక్త వెనుక ప్రార్థన చేశారు. ముస్లింలు ఈ ప్రదేశంలో రాత్రికి తమ శిబిరాన్ని ఏర్పాటు చేసుకున్నారు, మరియు మహా ప్రవక్త ముహమ్మద్ బిన్ మస్లమాను రాత్రి సమయంలో భద్రత మరియు నిఘా కోసం ఏర్పాట్లు చేయడానికి నియమించారు. అతను 50 మంది సహచరుల బృందంతో రాత్రంతా ముస్లిం సైన్యానికి కాపలాగా కొనసాగారు. (సీరత్ ఖాతమున్నబియ్యాన్, పేజీలు. 486-487)

అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులుల్ మొదట్లో వారితో పాటు వెళ్ళాడు, కానీ మార్గ మధ్యలో వెను తిరిగి వచ్చాడు.

దీని వివరాలు ఇలా ఉన్నాయి. ప్రాత: కాల సమయంలో ఉదయం సమయంలో, పవిత్ర ప్రవక్త షేఖాన్ నుండి మదీనా మరియు ఉహద్ మధ్య షౌత్ అని పిలువబడే ప్రదేశానికి బయలుదేరారు. అక్కడికి చేరుకోగానే, నమాజుకి సమయం ఆసన్నమైంది, కాబట్టి ప్రవక్త ఫజర్ నమాజు చేసారు. షౌత్ అనేది కనాత్ లోయ మరియు మదీనా మధ్య ఉన్న ప్రదేశం. ఈ ప్రదేశం నుండి, అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులూల్ మరియు అతని కపట సహచరులు పవిత్ర ప్రవక్తను విడిచిపెట్టి తిరిగి వచ్చారు. అతని సహచరులు 300 మంది ఉన్నారు, వీరంతా కపటవాదులు. తిరిగి వస్తున్నప్పుడు, అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులూల్ ఇలా వ్యాఖ్యానించాడు, "అతను (అంటే, పవిత్ర ప్రవక్త) నా మాట వినలేదు. వాస్తవానికి, అతను అభిప్రాయానికి యోగ్యత లేని యువకుల మాట విన్నాడు. అలాంటప్పుడు మన ప్రాణాలను ఏ ప్రాతిపదికన త్యాగానికి పెట్టాలో నాకు తెలియడం లేదు. (ఇవి అబ్దుల్లా మాటలు.) కాబట్టి ఓ ప్రజలారా, తిరిగి వెళ్లండి. కపటుల నాయకుడి నుండి వచ్చిన ఈ సూచనతో, మిగిలిన కపటులు ముస్లింలను విడిచిపెట్టి తిరిగి వెళ్లిపోయారు. వారు తిరిగి వెళ్ళడం చూసి, హజ్రత్ జాబిర్ రజి తండ్రి, హజ్రత్ అబ్దుల్లా బిన్ అమర్ రజి వారిని వెంబడించారు. అబ్దుల్లా బిన్ ఉబాయి వలె, అతను కూడా ఖజ్రాజ్ తెగకు చెందిన ప్రముఖ నాయకుడు. అతను తిరిగి వెళ్తున్న వారిని ఉద్దేశించి, "దేవునిపై ప్రమాణం! , నేను మిమ్మల్ని అడుగుతున్నాను, హుజూర్ (స) శత్రువు వారి పూర్తి శక్తి మరియు బలంతో హుజూర్ (స) ముందు నిలబడి ఉన్న సమయంలో మీరు ప్రవక్త మరియు ప్రజలకు ద్రోహం చేసి వెళ్ళడం మీకు సంతృప్తిని ఇస్తుందా?" అందుకు వాళ్ళు ఇలా జవాబిచ్చారు, "మీరు యుద్ధం చేయబోతున్నారని మాకు తెలిసి ఉంటే, మేము మొదట మీతో కలిసి ఇంత దూరం వచ్చిఉండేవాళ్ళం కాదు. యుద్ధం జరగదని మేము అనుకున్నాము. ఈ క్రమంలో తాము యుద్ధానికి సన్నద్ధమైనప్పటికీ వెనక్కి వెళ్తున్నామని నిర్ద్వంద్వంగా ప్రకటించారు. దీనిపై హజ్రత్ అబ్దుల్లా బిన్ అమర్ రజి ఇలా అన్నారు: "ఓ దేవుని శత్రువులారా! అల్లా మిమ్ములను త్వరలోనే నాశనం నాశనం చేస్తాడు. అల్లా తన ప్రవక్తను త్వరలో మీ నుండి విడిపిస్తాడు.

మరొక కథనంలో, అల్లామా ఇబ్న్ జజ్రి రజి ఇలా వ్రాశాడు: "బను సలామా మరియు బను హరిసా తెగలు అబ్దుల్లా బిన్ ఉబయ్ యొక్క ద్రోహాన్ని చూసినప్పుడు, వారు కూడా తిరిగి రావాలని అనుకున్నారు. ఈ రెండు తెగలు ముస్లిం సైన్యానికి ఇరువైపులా ఉన్నాయి. అయితే, సర్వశక్తిమంతుడైన అల్లా ఈ రెండు తెగలను పాపం నుండి రక్షించాడు మరియు ఈ రెండు తెగలు తిరిగి రావాలనే ఆలోచనను విడిచిపెట్టాయి. దీనిపై సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ వాక్యాన్ని అవతరింపజేశాడు:

**ఇజా హమ్మత్ తాఇఫతాని మిన్‌కుం అన్ తఫ్‌షలా వల్లాహు వలియ్యుహుమా వ అల ల్లాహి ఫల్ యతవక్కలలిల్ మూమినూన్** (ఆలే ఇమ్రాన్:123)

"'మీలోని రెండు వర్గములు, అల్లాహ్ వారి సంరక్షకుడని తెలిపియు, విశ్వాసులు అల్లాహ్‌నే విశ్వసించవలెనని తెలిసియు, పిరికి తనమును ప్రదర్శించిరి.

"అబ్దుల్లా బిన్ ఉబయ్ మరియు అతని 300 మంది వ్యక్తుల ద్రోహం కారణంగా, మహా ప్రవక్త వద్ద కేవలం 700 మంది సహచరులు మాత్రమే మిగిలారు.

అబ్దుల్లా బిన్ ఉబయ్ వెళ్ళిపోయాక, అన్సార్‌లు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు: "ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! యూదులలో మనకు మిత్రపక్షకులుగా ఉన్నవారిని, మనకు సహాయం చేయుచున్నవారిని మనం సహాయం కోరకూడదా?. వారు ఉద్దేశం మదీనాలోని యూదులను సూచిస్తున్నారు. బహుశా బనూ ఖురేజాకు చెందిన యూదులు కావచ్చును. ఎందుకనగా బనూ ఖురైజాకు చెందిన యూదులే హజ్రత్ సాద్ బిన్ ముఅజ్ యొక్క సమాఖ్యులు.హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ ఔస్ తెగకు నాయకుడు. హజ్రత్ సఅద్ రజిను గూర్చి కొంత మంది పండితులు ఇలా పేర్కొన్నారు. ముహాజిరిన్లలో హజ్రత్ అబూ బకర్ రజికు ఉన్న స్థానంతో సమానంగా అన్సారులలో హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్‌కు స్థానం గలదు. అయినప్పటికీ, ఈ ప్రశ్నకు మహా ప్రవక్త ఇలా సమాధానమిచ్చారు: "మాకు వారి సహాయం అవసరం లేదు." (సీరతుల్ హల్బియా, సంపుటి 2, పేజి 301, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) (ప్రొంగ్ సీరత్ పేజి 167, జవార్ అకాడమి కరాచి)

దీనిని ప్రస్తావిస్తూ హజ్రత్ మీర్జా బషీర్ అహ్మద్ రజి ఇలా వ్రాశారు: "మరుసటి రోజు, హిజ్రి 3వ సంవత్సరం, షవ్వాల్ మాసపు 15వ తేదీ లేదా క్రీ.శ. 624 మార్చి 31వ తేదీ శనివారం తెల్లవారుజామున ముస్లిం సైన్యం ముందుకు సాగింది, మార్గ మధ్యలో నమాజ్ చదివారు, తెల్లవారుజామున ఉహద్ పర్వతం సమీపంనకు చేరుకుంది. ఈ సందర్భంలోనే కపటుల అధినేత అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులూల్ అనే దుర్మార్గుడు ముస్లింలకు ద్రోహం చేసి 300 మంది అనుచరులతో కలిసి మదీనాకు తిరిగి వచ్చాడు, 'ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నా సలహాను పట్టించుకోలేదు. అనుభవం లేని యువకుల సలహాను పట్టించుకొని ఊగిపోతూ మదీనా నుంచి బయటకు వచ్చాడు. అందుకే, నేను అతనితో ఉండి పోరాడలేను అని తెలిపాడు. "కొందరు వ్యక్తులు అతనిని వారి స్వంత ఇష్టానుసారం హెచ్చరించారు, అలాంటి సమయంలో ఇలా ద్రోహం చేయడం సరికాదు అన్నారు. కానీ అతను ఎవరి మాటను వినలేదు. మరియు 'ఇది

| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

యుద్ధం అయితే, నేను కూడా పాల్గొనేవాడిని, కానీ ఇది యుద్ధం కాదు అది ఆత్మహత్య.' అని అన్నాడు.

ఇప్పుడు ముస్లిం సైన్యంలో మిగిలి ఉన్నది 700 మంది సైనికులు మాత్రమే. ఇది ఖురైష్‌ల 3,000 మంది యోధులలో నాలుగింట ఒక వంతు కంటే తక్కువ. ఇంకా, స్వారీలు మరియు యుద్ధ సామగ్రికి సంబంధించి, ఖురైష్‌ల సైన్యంతో పోల్చితే ముస్లిం సైన్యం చాలా బలహీనంగా ఉంది మరియు చాలా తక్కువగా ఉంది. ముస్లిం సైన్యంలో కవచం ధరించిన వంద మంది పురుషులు మరియు రెండు గుర్రాలు మాత్రమే ఉన్నాయి. దీనితో పోల్చి చూస్తే, అవిశ్వాస సైన్యంలో కవచం ధరించిన 700 మంది పురుషులు, 200 గుర్రాలు మరియు 3,000 ఒంటెలు ఉన్నాయి.

ఇలాంటి బలహీనమైన స్థితిలో "'అబ్దుల్లా బిన్ ఉబయ్ యొక్క 300 మంది చేసిన ద్రోహం వలన కొంత మంది బలహీన హృదయాలు కల్గిన ముస్లింలలో ఆందోళన మరియు అభద్రతను సృష్టించింది, వారిలో కొందరు ధైర్యం కోల్పోవడం ప్రారంభించారు. . అందువల్ల, పవిత్ర ఖురాన్‌లో పేర్కొన్నట్లుగా, ఈ బాధ మరియు ఆందోళన స్థితిలో, ముస్లింలలోని రెండు తెగలు, బను హరిస్ మరియు బను సలామా, మదీనాకు తిరిగి వెళ్ళాలని కూడా అనుకున్నారు, కాని వారి హృదయాలు ఇప్పటికీ విశ్వాస కాంతిని కలిగి ఉన్నాయి. , వారు తమను తాము సర్ధి చేయగలిగారు. స్పష్టమైన మార్గాలకు సంబంధించినంతవరకు, మరణం వారి కళ్లలో కనిపించినప్పటికీ, వారు తమ యజమాని పక్షాన్ని విడిచిపెట్టలేదు.

(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి, పేజి 487)

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇలా పేర్కొన్నారు: "మహా ప్రవక్త (స) 1,000 మంది సైన్యంతో మదీనా నుండి బయలుదేరారు. కొద్ది దూరం ప్రయాణించి ఆగి రాత్రికి బస ఏర్పాటు చేశారు. హుజూర్ (స) తమ సాంప్రదాయం ప్రకారం తమ సైన్యం శత్రు శిబిరం దగ్గరకు చేరుకున్నప్పుడు, తన సైన్యాన్ని కొంత మేరకు విశ్రాంతి తీసుకోవడానికి అనుమతించేవారు. తద్వారా వారు అవసరమైన సన్నాహాలు చేయవచ్చు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉదయం ప్రార్థన కోసం బయటకు వచ్చినప్పుడు, కొంతమంది యూదులు తమకు మిత్రపక్షంగా ఉన్న తెగలతో కలిసి రావడం చూశారు. మహా ప్రవక్త (స)కు యూదుల కుయుక్తుల గురించి తెలుసు కాబట్టి, వారిని వెనక్కి పంపమని ఆదేశించారు. దీనితో, కపటుల ప్రధానుడైన అబ్దుల్లా బిన్ ఉబయ్ బిన్ సులూల్ తన సహచరులలో 300 మందిని తీసుకొని వెళ్ళిపోయాడు: 'ఇది ఇక యుద్ధం కాదు! ఇది ఆత్మహత్య!' (అబ్దుల్లా బిన్ ఉబయ్ విడిచిపెట్టడానికి మరొక కారణం ఏమిటంటే, యూదులను వారితో కలిసి పోరాడటానికి ఎందుకు అనుమతించడం లేదని మరియు సహాయాన్ని ఆపడం ఒకరి స్వంత విధ్వంసాన్ని ఆహ్వానిస్తున్నదని అతను ప్రశ్నించాడు.) తత్ఫలితంగా, ముస్లింలు కేవలం 700 మందితో మిగిలిపోయారు. అవిశ్వాసుల సైన్యం పరిమాణంలో నాలుగో వంతు కూడా కాదు, నిబంధనల పరంగా మరింత తక్కువ. అవిశ్వాసుల శ్రేణిలో, కవచం ధరించిన 700 మంది పురుషులు ఉన్నారు, అయితే ముస్లింలలో కేవలం 100 మంది మాత్రమే ఉన్నారు. అవిశ్వాసుల వద్ద 200 మంది అశ్విక దళం ఉంది, అయితే ముస్లింల వద్ద కేవలం 2 గుర్రాలు మాత్రమే ఉన్నాయి. (దిబాచా తఫ్సీర్-ఉల్-ఖురాన్, అన్వర్-ఉల్-ఉలమ్, వాల్యూం. 20, పేజీలు. 248-249)

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బను హరిస్ ప్రాంతానికి చేరుకున్నప్పుడు, ఒక సహచరుడి గుర్రం తన తోకను ఊపుతూ అతని కత్తిని కొట్టింది. ప్రమాదాన్ని పసిగట్టిన అతను వెంటనే తన కత్తిని తీశాడు. మహా ప్రవక్త (స)ఎల్లప్పుడూ ఆశాజనకంగా ఉండేవారని మరియు చెడు శకునాల గురించి ఎప్పుడూ చింతించలేదని కథకుడు పేర్కొన్నాడు. మహా ప్రవక్త తన సహచరుడితో ఇలా అన్నాడు: "నీ కత్తిని ఒరలోకి తిరిగి పెట్టుము, ఎందుకంటే ఈ రోజు ఖచ్చితంగా కత్తులు తీయబడతాయని నేను భావిస్తున్నాను." (అస్-సిరా అల్-నబవియా, ఇబ్న్ హిషామ్, వాల్యూం. 3, పేజీలు. 447-449)

ఈ సంఘటన ద్వారా ప్రవక్త (స) గ్రహించినది ఇదే. అప్పుడు హుజూర్ (స) సహచరుల వైపు తిరిగి ఇలా అన్నారు: "మమ్మల్ని శత్రువుల దగ్గరికి ఎవరు నడిపిస్తారు?" అంటే, సాధారణంగా ఉపయోగించని మార్గాన్ని ఉపయోగించి వారిని తీసుకెళ్లడం. దీనిపై హజ్రత్ అబూ ఖైతమహ్ రజి ఇలా అన్నారు: "ఓ అల్లాహ్ యొక్క ప్రవక్తా! నేను దారి చూపుతాను. " ఇబ్న్ సాద్ మరియు ఇతరులు అతని పేరును అబూ హతమా అని పేర్కొన్నారు. అయినప్పటికీ, ఆ అనుచరుడు హుజూర్ (స)ను వారి పచ్చిక బయళ్ళు మరియు భూమి గుండా వెళ్ళే మార్గాన్ని ఉపయోగించి బనూ హారస్ పరిసర ప్రాంతాలకు తీసుకెళ్లాడు. ఈ మార్గంలో ముస్లిం సైన్యాన్ని తీసుకొని, వారు ఉహుద్ పర్వత మార్గానికి చేరుకుని శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఉహద్ పర్వతం వారి వెనుక మరియు మదీనా వారి ముందు ఉండే విధంగా వారు విడిది చేశారు. (అల్-సిరా అల్-హలబియా, వాల్యూం. 2, బీరూట్, లెబనాన్: దార్ అల్-కుతుబ్ అల్-ఇల్మియా, పేజీలు. 301-302)

అనంతరం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలను ఉద్దేశించి ప్రసంగించారు.

ఉహుద్ పర్వత స్థావరం వద్ద ముస్లింలను వరుసలలో ఏర్పాటు చేశారు. శనివారం, ఫజర్ నమాజ్ సమయం సమీపించింది. ముస్లింలు తమ ముందు విగ్రహారాధకులను చూడగలిగారు. హజ్రత్ బిలాల్ రజి అజాన్‌ను మరియు అకామత్‌ను ఇచ్చారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు ఫజర్ నమాజ్ చదివించారు. ముహమ్మద్ బిన్ ఉమర్ అల్-అస్లామీ ఇలా తెలిపాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలబడి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. "ఓ ప్రజలారా! అల్లాహ్ తాలా ఖురాన్‌లో నాకు ఇవ్వబడిన వాటిని గురించి నేను మీకు సలహా ఇస్తున్నాను. ఆ గ్రంథములోని ఆ ఆదేశాలకు కట్టుబడి ఉండాలి మరియు నిషేధించబడిన వాటికి దూరంగా ఉండాలి.

ఈ రోజు మీరు ప్రతిఫలాన్ని మరియు ఆశీర్వాదాలను పొందగల రోజు. ఎవరైతే దీనిని దృష్టిలో ఉంచుకుంటారో, వారు సహనంతో, దృఢ నిశ్చయంతో మరియు సంతృప్తిగా ఉంటారు. (వారు దీనిని సాధించాలనుకుంటే ఒకరు ఓపిక పట్టాలి.) ఈ రోజు మీరు శత్రువుతో పోరాడటానికి సమావేశమయ్యారు, ఇది శక్తివంతమైన పని. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మార్గనిర్దేశం చేసే వారికి తప్ప, నిజంగా స్థిరంగా ఉండగలిగే వ్యక్తులు చాలా తక్కువ మంది ఉంటారు, ఎందుకంటే అల్లా తనకు విధేయత చూపే వారికి సహాయం చేస్తాడు, అయితే అల్లాహ్ పట్ల అవిధేయత చూపే వారికి సాతాను సహాయం చేస్తాడు. కాబట్టి, మీ జిహాద్‌లో సహనం చూపడం ద్వారా మీ చర్యలను ప్రారంభించండి మరియు దాని ద్వారా అల్లా మీకు వాగ్దానం చేసిన సహాయాల కోసం శోధించండి. మీకు మార్గనిర్దేశం చేయాలని నేను కోరుకుంటున్నాను కాబట్టి నేను మీకు అందించిన ఆదేశాలను అనుసరించడం మీ బాధ్యత. నిస్సందేహంగా, విభేదాలు మరియు తగాదాలు నిస్సహాయత మరియు బలహీనతకు సంకేతం మరియు అల్లాహ్ దీని పట్ల అసంతృప్తి చెందాడు. (అసమ్మతి ఉండకూడదు. అలాంటివారికి సహాయం అందదు లేదా విజయం సాధించలేరు.)

ఓ ప్రజలారా! ఎవరైనా చట్టవిరుద్ధమైన పనులు చేస్తే, సర్వశక్తిమంతుడైన అల్లా ఆ వ్యక్తి నుండి తనను తాను దూరం చేసుకుంటాడని నా హృదయంలో ఉంచబడింది. (దీనికి అల్లాహ్ సంతోషించడు.) ఎవరైనా చట్టవిరుద్ధమైన చర్యలకు దూరంగా ఉంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారి పాపాలను క్షమిస్తాడు. ఎవరైనా నాకు ఒకసారి దరూద్‌లు పంపితే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు అతని దేవదూతలు అతనిపై 10 సార్లు దయను పంపుతారు. ఎవరైతే ఒక సత్కార్యాన్ని

| వర్తమాన ఖలీఫా వాక్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

చేస్తారో, అది విశ్వాసికైనా, అవిశ్వాసికైనా సరే, అతని ప్రతిఫలం సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌చే నిర్ణయించబడుతుంది. అతను ఈ జీవితంలో తక్షణమే ప్రతిఫలాన్ని పొందుతాడు మరియు ఒక విరామం తర్వాత, అతను పరలోకంలో దాని కోసం ప్రతిఫలాన్ని కూడా అందుకుంటాడు. పిల్లలు, మహిళలు, జబ్బుపడినవారు మరియు బందిఖానాలో ఉన్న బానిసలు మినహా అల్లాహ్ మరియు పునరుత్థాన దినాన్ని విశ్వసించే ప్రతి వ్యక్తికి శుక్రవారం ప్రార్థనలు చేయడం విధిగావించబడింది. ఎవరైతే దీని పట్ల ఉదాసీనత చూపిస్తారో, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతని పట్ల ఉదాసీనత ప్రదర్శిస్తాడు. (సారాంశం ఏమనగా, మహా ప్రవక్త (స) పూర్తి మార్గదర్శకాలను రూపొందించారు, బహుశా హుజూర్ (స) చూసిన కల కారణంగా కావచ్చును. ఇది ముస్లింలు తమ ప్రవర్తన ఎలా ఉండాలనే దానిపై పూర్తి మార్గదర్శకాల సమితి.)

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరల ఇలా అన్నారు: "సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్వయం సమృద్ధి గలవాడు, ప్రశంసనీయుడు. మిమ్ములను అల్లాహ్‌కు దగ్గరగా చేయాలనే ఉద్దేశంతోనే నాకు తెలిసిన పనులన్నింటినీ అనుసరించమని నేను మీకు ఆజ్ఞాపించాను మరియు మిమ్మల్ని నరకాగ్నికి దగ్గరగా నెట్టివేసే అన్ని పనుల గురించి నేను మిమ్మల్ని హెచ్చరించాను.

విశ్వాసపాత్రమైన ఆత్మ నా హృదయంపై చేసిన దైవవాణి ఏమిటనగా, ఏ వ్యక్తి కూడా వారి న్యాయమైన నిబంధనలను పొందే వరకు మరణాన్ని రుచి చూడదు. ఆ నిబంధనలు అందుకోవడంలో జాప్యం జరిగినా వారి కేటాయింపులు తగ్గవు. (అంటే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఒకరి పనులకు ప్రతిఫలాన్ని అందజేస్తాడు. ఇది అన్ని రకాల నిబంధనలను సూచిస్తుంది.) కాబట్టి, మీ ప్రభువుకు భయపడండి మరియు మీరు నిబంధనలను అనుసరించడంలో మితంగా వ్యవహరించండి, తద్వారా మీరు వాటి నుండి ఆశీర్వాదాలను పొందవచ్చు. వాటిని వెంబడించడంలో మీరు కష్టాల్లోకి నెట్టబడతారు. (సద్గుణ కార్యాలను నిర్వహించండి, ఉన్నతమైన నైతికతను పొందండి మరియు ఎల్లప్పుడూ చట్టబద్ధమైన మరియు స్వచ్ఛమైన నిబంధనలను పొందేందుకు కృషి చేయండి), ఎందుకంటే అల్లాహ్ మనిషి కోసం ఏమి నిల్వ ఉంచాడో అది అల్లాహ్‌కు విధేయత చూపడం ద్వారా మాత్రమే సాధించబడుతుంది.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీకు ఏది చట్టబద్ధమైనది మరియు ఏది చట్టవిరుద్ధమో స్పష్టంగా నిర్వచించాడు, అయితే ఈ రెండింటి మధ్య సందేహాస్పదమైన అనేక విషయాలు ఉన్నాయి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ రక్షించిన వారికి తప్ప చాలా మందికి వాటి గురించి తెలియదు. మీలో వారికి దూరంగా ఉన్నవారు వారి గౌరవాన్ని మరియు వారి విశ్వాసాన్ని నిలబెట్టుకుంటారు. మరియు వాటిలో (అనగా, చట్టవిరుద్ధమైన పనులు) మునిగిపోయే వారి ఉదాహరణ, తన నిషిద్ధ మేత మేతకు దగ్గరగా ఉన్న గొర్రెల కాపరి వంటిది. అతను ఆ పచ్చిక బయళ్లలోకి ప్రవేశించే అవకాశం ఉంటుంది. ప్రతి రాజుకు ఒక పచ్చిక బయలు ఉంటుంది, అది నిషేధించబడిన పచ్చిక బయళ్లను కలిగి ఉంటుంది.

వినండి, నిస్సందేహంగా సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క నిషేధించబడిన పచ్చిక బయళ్ళు అతను చట్టవిరుద్ధమని ప్రకటించాడు. (అల్లాహ్ స్పష్టంగా చట్టవిరుద్ధం చేసిన వాటి నుండి దూరంగా ఉండండి.) విశ్వాసులు మొత్తం విశ్వాసులతో పోలిస్తే విశ్వాసి శరీరంతో పోలిస్తే తలను పోలిన ఉదాహరణ వంటిది. ఒక వ్యక్తి తలనొప్పితో బాధపడుతున్నప్పుడు, శరీరం మొత్తం నొప్పిని అనుభవిస్తుంది. (సుబుల్ అల్-హుదా వా అల్-రషద్ వాల్యూం. 4 దార్ అల్-కుతుబ్ అల్-'ఇల్మియా పేజీలు. 189-190)

ఈ రోజు ముస్లింలు ఈ విషయాలపై శ్రద్ధ వహిస్తే, శత్రువులకు వారి వైపు చూసే ధైర్యం కూడా ఉండదు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ రజి ఇలా పేర్కొన్నారు: "ఉహుద్ రోజున శత్రువులు మక్కా నుండి మదీనాకు నడిచారు. అబూ సుఫ్యాన్ సిరియా నుండి తీసుకువచ్చిన సామాగ్రి, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం బదర్ వైపు ప్రయాణించి అతని అట్టి వ్యాపార సామాగ్రిని అడ్డగించి, తద్వారా అవిశ్వాసుల బలాన్ని పూర్తిగా ఛిద్రమైపోయినట్లు చేసినా కూడ ఇప్పుడు అదే సామాగ్రిని ముసల్మానులతో పోరాడుటకు సమీకరించారు. ఖురాన్‌లోని ఈ క్రింది వచనం దీని గురించి మరియు దీని కోసం ఖర్చు చేసిన వారిని సూచిస్తుంది: **ఇన్నల్లజీన కఫరూ యున్‌ఫిఖూన అమ్‌వాలహుం లి యసుద్దూ అన్ సబీలిల్లాహి ఫజయున్‌ఫిఖూనహా సుమ్మ తకూను అలైహిం హస్‌రత** (అన్‌ఫాల్:37) అనగా నిశ్చయంగా, అవిశ్వాసులు తమ సంపదను అల్లాహ్ మార్గం నుండి మనుష్యులను దూరం చేయడానికి ఖర్చు చేస్తారు. వారు ఖచ్చితంగా దానిని ఖర్చు చేస్తూనే ఉంటారు. కానీ అది వారికి పశ్చాత్తాపానికి మూలంగా మారుతుంది. ''ఈ యుద్ధంలో, బని తహమా మరియు బని కినానా కూడా పాల్గొన్నారు మరియు శత్రువుల సంఖ్య దాదాపు 3,000కి చేరుకుంది. వారందరూ సాయుధులై ఉన్నారు. వారిలో 700ల మంది కవచం ధరించారు. ప్రతి ఒక్కరు ముస్లింలపై త్వరగా ప్రతీకారం తీర్చుకోవాలని తహతహలాడారు. అనేక చిన్న తెగలతో కూడిన ఈ ఉత్సాహభరితమైన సైన్యం అబూ సుఫ్యాన్ ఆధ్వర్యంలో ఉంది మరియు మదీనా యొక్క వాయువ్య ప్రాంతంలో తమ స్థావరాన్ని దృఢంగా స్థాపించింది. వారికీ మదీనా నగరానికీ మధ్య ఉహద్ లోయ మాత్రమే మిగిలిపోయింది. తమ స్థావరాన్ని ఏర్పరచుకున్న తరువాత, అవిశ్వాసులు మదీనా ప్రజల పొలాలు మరియు తోటలను నాశనం చేయడం ప్రారంభించారు. సహచరులు చాలా కోపంగా ఉన్నారు మరియు ముస్లింలు ప్రతీకారానికి సిద్ధమయ్యారు. వారు తమను తాము రక్షించుకోవడానికి అనుమతి ఇవ్వాలని మహా ప్రవక్తని తీవ్రంగా అభ్యర్థించారు. వారితో పోరాడటానికి మహా ప్రవక్త (స) 1,000 మందిని తీసుకొని మదీనా నుండి బయలుదేరారు. మదీనాలో నివసించిన అబ్దుల్లా బిన్ ఉబయ్ అనే అధినాయకుడు, యుద్ధానికి ముందు కీలకమైన క్షణాల్లో, తన 300 మంది వ్యక్తులతో కలిసి ముస్లింల నుండి తనను తాను వేరు చేసుకున్నాడు. ముస్లిం సైన్యం ఇప్పుడు 1000 నుండి కేవలం 700కి తగ్గించబడింది. ఈ చిన్న సైన్యంలో కేవలం రెండు గుర్రాలు మాత్రమే ఉన్నాయి, అయినప్పటికీ, వారు ధైర్యంగా ముందుకు సాగారు. ఖర్జూర తోట గుండా వెళుతూ ఉహుద్ పర్వతం వద్దకు చేరుకున్నారు. ముస్లిం సైన్యం రాత్రంతా పర్వత లోయలో విడిది చేసి, ఫజర్ ప్రార్థన చేసిన తర్వాత, వారు యుద్ధభూమిలో సమావేశమయ్యారు.

(ఫసలుల్ ఖితాబ్, భాగం 1, పేజి 124-125)

మరో మాటలో చెప్పాలంటే, ఆ సమయంలో యుద్ధం ప్రారంభమైంది. దీని వివరాలు ఇన్షా అల్లాహ్ తదుపరి జుమా ప్రసంగంలో వివరించబడతాయి.

పాలస్తీనియన్ల కోసం ప్రార్థించమని నేను సభ్యులకు నిరంతరం గుర్తు చేస్తున్నాను. కాబట్టి వారి కోసం ప్రార్థించడం కొనసాగించండి. ఇటీవలి రోజుల్లో, పోరాటంలో విరామం ముగిసిన తర్వాత, ఊహించినది ఇప్పుడు జరుగుతోంది. ఇజ్రాయెల్ ప్రభుత్వం గాజాలోని ప్రతి భాగానికి మునుపటి కంటే ఎక్కువ శక్తితో బాంబులు వేసి దాడి చేస్తోంది. మరింత మంది అమాయక పిల్లలు మరియు పౌరులు బలిదానం చేస్తున్నారు. ఇప్పుడు, బహుశా యూదుల విశ్వాసానికి చెందిన యునైటెడ్ స్టేట్స్‌లోని కాంగ్రెస్ ప్రతినిధి కూడా ఇది సరిపోతుందని మరియు దీనిని అంతం చేయడంలో యునైటెడ్ స్టేట్స్ తన వంతు పాత్ర పోషించాలని అన్నారు. ఉత్తరాదిలోనూ, దక్షిణాదిలోనూ ఏకకాలంలో జరుగుతున్న ఈ కాల్పులు, బాంబు దాడులు ముగియాలని అమెరికా అధ్యక్షుడు కూడా ఇప్పుడు సూచనప్రాయంగా చెబుతున్నారు. దక్షిణాదిలో ఏమీ చేయరు అని ముందు చెప్పినా ఇప్పుడు అక్కడ కూడా దాడులు జరుగుతున్నాయి. అయితే, అమెరికా అధ్యక్షుడి మాటలు మానవాళి పట్ల ఏదో కనికరం వల్ల వచ్చినవని మనం పొరపాటు కాకూడదు, అయితే ఈ మాటలు యునైటెడ్ స్టేట్స్‌లో ఎన్నికలు జరుగుతున్నందున, ఈ మాటలు అతని స్వలాభం కోసం. ముస్లిం అమెరికన్ల వలె యువ జనాభా కాల్పుల విరమణ కోసం పిలుపునిస్తున్నారు. అందుకే ఇదంతా ఓట్లు గెలవడానికి చేస్తున్నారు, లేకపోతే పాలస్తీనియన్లపై లేదా ముస్లింలపై కనికరం లేదు.

ముస్లిం దేశాల గొంతులు కొంత బలం పుంజుకున్నాయి, అయినప్పటికీ వారు ఏకమై కాల్పుల విరమణకు పిలుపునిచ్చే వరకు ప్రయోజనం ఉండదు. సర్వశక్తిమంతుడైన అల్లా ముస్లింల మధ్య ఐక్యతను నెలకొల్పాలి.

ముస్లిం ప్రపంచంలో ఐక్యత లేదని, ముస్లింలు ఒకరినొకరు చంపుకుంటున్నారని ముస్లిమేతర ప్రపంచానికి తెలుసు. యెమెన్ మరియు అదే విధంగా ఇతర ముస్లిం దేశాల ఉదాహరణ తీసుకోండి. ముస్లింల చేతుల్లో వేలాది మంది పిల్లలు మరియు అమాయకులు చంపబడుతున్నారు, వాస్తవానికి, కొన్ని చోట్ల వందల వేల మంది చంపబడ్డారు. పర్యవసానంగా, ఇది ముస్లిమేతరులకు ధైర్యాన్ని కలిగిస్తుంది, వారు ముస్లింలపై క్రూరత్వాన్ని ప్రదర్శించడం మంచిదని భావించారు, ఎందుకంటే ముస్లింలు తమపై కూడా క్రూరత్వానికి పాల్పడుతున్నారు. ముస్లింలు ఇతర ముస్లింల జీవితాలను పట్టించుకోనప్పుడు, శత్రువులకు ఎందుకు

శ్రద్ధ ఉంటుంది? సర్వశక్తిమంతుడైన అల్లా ఖురాన్‌లో ఇతర ముస్లింల ప్రాణాలను హరించడం గురించి ఖచ్చితంగా హెచ్చరించాడు మరియు అలా చేసే ముస్లింను నరకానికి గురి చేశాడు. సర్వశక్తిమంతుడైన అల్లా ముస్లింలు ఒకరికొకరు పోట్లాడుకునే బదులు, ప్రపంచంలోని అన్యాయాన్ని అంతం చేసే సాధనంగా మారడానికి వీలు కల్పించుగాకా!.

ఐక్యరాజ్యసమితి తన స్వరాన్ని పెంచడానికి ప్రయత్నించింది, కానీ వాటిని ఎవరు వింటారు? ఇలాంటివి చేస్తాం అని వాదిస్తున్నా తమ మాట వినేవారు లేకపోవడంతో ఏమీ చేయలేకపోతున్నారు. ప్రధాన శక్తులు తమ హక్కులను అమలు చేస్తాయి. సర్వశక్తిమంతుడైన అల్లా ముస్లింలపై దయ చూపుగాక.

ఈ క్రూరత్వాలను అంతం చేయడానికి, మనం ప్రార్థన చేయాలి మరియు దీనితో పాటు – నేను ఇప్పటికే సభ్యులకు వారి జమాత్‌ల ద్వారా తెలియజేసినట్లు – వారు తమ స్థానిక అధికారులను మరియు రాజకీయ నాయకులను సంప్రదించాలి, తద్వారా వారు ఈ అన్యాయాలను అంతం చేయడానికి తమ గొంతులను పెంచుతారు. అదేవిధంగా, ఈ అన్యాయాలను అంతం చేయడానికి మనం ప్రయత్నించాలి అనే సందేశాన్ని మన పరిచయాల మధ్య తప్పనిసరిగా తెలియజేయాలి. సర్వశక్తిమంతుడైన అల్లా అమాయకులను అన్యాయాల నుండి రక్షించుగాక.

ప్రార్థనల తర్వాత, నేను పరోక్ష రెండు అంత్యక్రియల ప్రార్థనలు నిర్వహిస్తాను. మొదటిది హాలండ్‌కు చెందిన గౌరవనీయులైన మసుదా బేగం అక్మల్ సాహిబా. ఆమె జమాత్ మిషనరీ అయిన దివంగత గౌరవనీయుడైన అబ్దుల్ హకీమ్ అక్మల్ సాహిబ్ భార్య. ఆమె ఇటీవల మరణించింది: ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. ఆమె తాత, మియా అబ్దుస్ సమద్ సాహిబ్ రజి మరియు ముత్తాత, హజ్రత్ మియా ఫతే దిన్ సాహిబ్ సెఖ్వానా రజి ఖాదియన్‌కు చెందిన వారు . ఇద్దరూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సహచరులు. మృతురాలు తన భర్తతో పాటు హాలండ్‌లో చాలా కాలం పాటు విశ్వాస సేవలో నిమగ్నమై ఉంది. 1957లో హజ్రత్ ముస్లే మౌవూద్ రజి సూచన మేరకు, అక్మల్ సాహిబ్ మొదటిసారిగా హాలండ్‌కు వచ్చాడు మరియు అతని భార్య అతనితో రలేదు. ఆమె 1969లో అతని వద్దకు వచ్చింది. తర్వాత తిరిగి వచ్చి, 1986లో మళ్లీ వెళ్లింది. తన వైవాహిక జీవితంలో, ఆమె భర్త విదేశాల్లో సేవ చేయడం వల్ల దాదాపు 15 సంవత్సరాలు తనంతట తానుగా గడిపింది.

ఆమె హాలండ్‌లో ఉన్న సమయంలో ఆమె చెప్పుకోదగిన సేవలలో లజ్నా ఇమాఉల్లా హాలండ్ స్థాపన కూడా ఉంది. లజ్నా ఇమాఉల్లా హాలండ్‌కు మొదటి అధ్యక్షురాలిగా కూడా ఆమె గౌరవాన్ని పొందారు. ఆమెకు ఖిలాఫత్ పట్ల గాఢమైన చిత్తశుద్ధి మరియు విధేయతతో కూడిన సంబంధం ఉంది. ఆమె నీతిమంతురాలు, పవిత్రమైనది మరియు క్రమం తప్పకుండా ప్రార్థనలు చేసేవారు. మరియు ఉపవాసాలు పాటించేవారు. ఆమె వసియ్యత్ చేసింది. ఆమెకు ముగ్గురు కుమారులు మరియు ఒక కుమార్తె ఉన్నారు, వీరంతా ఒక విధంగా లేదా మరొక విధంగా జమాత్‌కు నిజాయితీగా సేవ చేస్తున్నారు. ఆమె కుమారులలో ఒకరు అన్సరుల్లా హాలండ్ అధ్యక్షుడిగా ఉండేవారు మరియు మరొకరు అన్సరుల్లా హాలండ్ అధ్యక్షుడిగా ఈ సంవత్సరం ఎన్నికై ఉండవచ్చు. ఇది పక్కన పెడితే వారు కూడా సేవలు అందిస్తున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లా మరణించినవారికి క్షమాపణ మరియు దయను ప్రసాదించుగాకా! మరియు ఆమె పుణ్యాల వారసత్వాన్ని ఆమె పిల్లలు కొనసాగించేలా చేయుగాకా!.

తదుపరి ప్రస్తావన రబ్వాలోని తాలిముల్ ఇస్లాం హైస్కూల్‌లో ఉపాధ్యాయుడిగా ఉన్న మాస్టర్ అబ్దుల్ మజీద్ సాహిబ్, జీవిత-భక్తుడు గారిది. ఆయన కూడా ఇటీవల మరణించారు. అతను తన పదవీ విరమణ తర్వాత కెనడాకు వెళ్ళాడు, అక్కడ అతను మరణించాడు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.

ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అతని కుమారుడు మజర్ మజీద్ ఇలా తెలిపాడు, "మా నాన్న చాలా గొప్ప లక్షణాలను కలిగి ఉన్నారు. అతను చాలా నిరాడంబరంగా ఉండేవాడు మరియు చాలా సాధారణ జీవితాన్ని గడిపాడు. వారి వివాహం నుండి అతని మరణం వరకు, అతను చాలా సద్గుణవంతుడు అని మా అమ్మ నాకు చెబుతుంది. పెళ్లయిన కొన్నేళ్ల తర్వాత ఓ రోజు బిగ్గరగా ప్రార్థిస్తూ ఏడ్చాడు. అతను తన ప్రార్థనను పూర్తి చేసిన తర్వాత, అతను దేని కోసం ప్రార్థిస్తున్నాడని మా తల్లి అతనిని అడిగింది. ఆయన స్పందిస్తూ, 'నా జీవితాన్ని అంకితం చేయడంతోపాటు రబ్వాలోని తాలిముల్ ఇస్లాం హైస్కూల్‌లో ప్రొఫెసర్‌గా పనిచేయాలనేది నా కోరిక. (అతను ఇంతకుముందు తన సొంత ప్రాంతంలో వేరే చోట ఉండేవాడు.) కాబట్టి, సర్వశక్తిమంతుడైన అల్లా నా కోరికను తీర్చాలని మరియు నా భార్యను కూడా దీనికి అంగీకరించి, ఆమె హృదయ తృప్తిని ప్రసాదించాలని నేను ప్రార్థిస్తూ ఉన్నాను. తక్షణమే ఖలీఫతుల్ మసీహ్‌కు ఒక జీవిత భక్తుడిగా మారమని అభ్యర్థిస్తూ లేఖ రాసాను. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క దయతో అతను భక్తుడిగా మారడానికి అభ్యర్థనను వ్రాసాడు – ఇది ఖలీఫతుల్ మసీహ్ ర్రాబేహ్ కాలంలో జరిగింది మరియు అతను రబ్వాకు పంపిన అభ్యర్థనను ఆమోదించారు.

అతను ఇలా తెలిపాడు, "ప్రతి నెల, మా నాన్న తన వేతనాన్ని స్వీకరించినప్పుడు, మొదటగా ఆర్థిక కార్యదర్శిని సందర్శించి తన చందాను అందించేవారు. ఆ తరవాత మిగిలి దానిని తీసుకుని అమ్మ చేతికి ఇచ్చేవాడు. రబ్వాకు వెళ్లిన తర్వాత అతను చాలా క్లిష్ట పరిస్థితుల్లో జీవించాడు, అయినప్పటికీ అతను ఎప్పుడూ ఫిర్యాదు చేయలేదు. అతను ఎప్పుడూ ప్రాపంచిక లేదా భౌతిక విషయాల పట్ల కోరికను వ్యక్తం చేయలేదు. సకాలంలో ప్రార్థనలు చేయాలని మరియు జమాత్ మరియు ఖిలాఫత్‌తో అనుబంధంగా ఉండాలని అతను ఎల్లప్పుడూ మాకు తోబుట్టువులకు సలహా ఇచ్చాడు. ఆ సమయంలో, జమాత్ ఆర్థిక పరిస్థితులు బాగా లేవు మరియు చాలా కష్టాలు ఉంటాయి, అయినప్పటికీ అతను చాలా సహనంతో జీవించాడు. నేను పాఠశాలలో ఉన్నప్పుడు అతను బోధించేవాడు, మరియు నేను అతనిని గమనించాను ఈ విషయాలు కేవలం తన కొడుకు తన తండ్రిని మెచ్చుకోవడానికి చెబుతున్న మాటలు కాదు. అతను ఖచ్చితంగా ఈ సద్గుణ లక్షణాలను కలిగి ఉన్నాడు. అహ్మదీయేతరులు కూడా అతనిని చూసి ముగ్ధులయ్యారు. 1985లో ప్రభుత్వం అతనికి పదోన్నతి కల్పించినప్పుడు లేదా 1973లో లేదా బహుశా 1974 తర్వాత పాఠశాల జాతీయం చేయబడినప్పుడు అతను పాఠశాలలోనే ఉండాలని ఎంచుకున్నాడు. అతను ఉన్నత పాఠశాలలో కొంతకాలం గడిపాడు మరియు తరువాత 1985లో ఇస్లామియా హైస్కూల్ భేరా యొక్క ప్రధానోపాధ్యాయునిగా పదోన్నతి పొంది పంపబడ్డాడు. అక్కడ డిప్యూటీ ప్రధానోపాధ్యాయుడు కూడా జామీ మసీదుకు ఇమామ్‌గా ఉన్నాడు మరియు ఇతను అహ్మదీ అయినందున అతను ఇతనిని వ్యతిరేకిస్తాడని అనిపించింది, అయినప్పటికీ ఇతని మంచి స్వభావం కారణంగా, అతను ఇతనిని చాలా గౌరవించాడు మరియు ఇతనితో చాలా మర్యాదగా ఉన్నాడు.

"ఒక రోజు, అతను ఖాదియానీ అయినప్పటికీ, అతను చాలా సద్గుణవంతుడని ఇతర ఉపాధ్యాయులతో చెప్పడం నేను విన్నాను" అని ఒకరు చెప్పారు. ఇలా సైలెంట్ తబ్లీగ్ చేసి తనను వ్యతిరేకించిన వారిపై కూడా ప్రభావం చూపేలా చేశాడు. అతని విద్యార్థులు తరచుగా అతనిని చూడటానికి వస్తారు మరియు "మేము మీ విద్యార్థులమే" అని చెప్పేవారు. అయినప్పటికీ, అతను ఆ విద్యార్థుల గురించి చాలా గర్వంగా ఉండేవాడు మరియు భగవంతుని కొరకు తమ జీవితాలను అంకితం చేసిన వారి గురించి ప్రస్తావించాడు. అలాంటి జీవిత భక్తుడు తన విద్యార్థిగా ఉండేవాడని ఆయన చాలా ఆనందంగా చెప్పేవారు. ఆయనకు జీవిత సమర్పితుల పట్ల ఎంతో గౌరవం ఉండేది. సర్వశక్తిమంతుడైన అల్లా మరణించిన వ్యక్తికి అతని క్షమాపణ మరియు దయను ప్రసాదించుగాకా!, అతని స్థితిని పెంచి, అతని సద్గుణాల వారసత్వాన్ని అతని పిల్లలు కొనసాగించేలా చేయుగాకా!.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

## 'దుఆ ప్రాముఖ్యత మరియు శుభాలు"

### జల్సా సాలాన ఉపన్యాసం ఖాదియాన్

**గౌరవనీయులైన సభాధ్యక్షులు, ప్రియమైన శ్రోతలారా!**

అస్సలాము అలైకుమ్ వ రహ్మాతుల్లాహి వ బరకాతుహు-

నా ఉపన్యాస శీర్షిక ఏమనగా! **"దుఆ ప్రాముఖ్యత మరియు శుభాలు"**

దుఆ ప్రాముఖ్యతను తెలుపుతూ అల్లాహ్ తఆలా ఖుర్ఆన్ కరీమ్‌లో ఇలా తెల్పినాడు;- **"వఇజా సఅలక ఇబాదీ అన్నీ ఫిన్నీ ఖరీబున్ ఉజీబు దవతద్దాఇ ఇజా దాఆని ఫల్‌యస్తజీబూలీ వల్‌యుఅఎమినూబీ లఅల్లహుమ్ యుర్షిదూన్" (అల్ బఖ్రాహ్: 187)** అనువాదం:- (ఓ ప్రవక్తా!) నా దాసులు, నన్ను గురించి నిన్ను అడిగితే "నిశ్చయంగా నేను (వారికి) అతి సమీపంలోనే ఉన్నాననీ, నన్ను పిలుస్తూ ప్రార్థించేవాని పిలుపును విని నేను అతనికి జవాబు ఇస్తాను. కనుక వారు సన్మార్గం పొందడానికి, నా ఆజ్ఞను పాటించాలి. మరియు నా యందు విశ్వాసం కలిగి ఉండాలి." అని చెప్పు. **"ఖుల్ మా యఅబఉ బికుమ్ రబ్బీ లౌలా దుఆఉకుమ్" (అల్ ఫుర్ఖాన్:78)** అనువాదం:- (ఓ ప్రవక్త(స)) వారితో ఇలా అను;- మీ దుఆయే లేకపోతే, నాప్రభూ మిమ్మల్నీ లక్ష్యపెట్టేవాడే కాదు. ఇంకా ఇలా తెల్పినాడు, **"వ ఖాల రబ్బికుము ద్ఊనీ అన్‌తజిబ్ లకుమ్" (ఘాఫిర్:61)**అనువాదం;- మీరు నాతో దుఆ చేయండి నేను మీ దుఆలను స్వీకరిస్తాను.

ఇప్పుడు నేను **దుఆ** గురించి కొన్ని విషయాలను సంక్షిప్తంగా తెల్పుతాను. అల్లాహ తఅలా ఖుర్ఆన్ కరీమ్‌లో చాలా స్పష్టంగా, తిరస్కరించలేని నిదర్శణాలతో పదే, పదే అల్లాహ్ తన ప్రవక్తల, అవతారపురుషుల ద్వారా అల్లాహ్ ఒక్కడేనని మరియు ఆయన తప్ప మరో ఆరాధ్యదైవం లేదనీ, కావున మానవుడు, తన అవసరలు, కోరికలు మరియు సు:ఖ, దు:ఖాలు ఆయనకే తెలపాలనీ, మన దుఆలను, ఆలాపణలను విని వాటిని స్వీకరిస్తానని బొధించి నాడు. అల్లాహ్ తఅలా, ఖుర్ఆన్ కరీమ్‌లో ఒక చోట ఇలా తెల్పినాడు;- మీరు మీ ప్రభువును బహిరంగంగానూ, రహస్యంగానూ వేడుకోండి. (ఎందుకంటే) అల్లాహ్ దుఆలను వినేవాడు. కలత చెందుతూ దుఆలు చేసేవాని దుఆలను విని వారి కష్టాలను దూరం చేస్తాడు. ఆయన తప్ప ఈ ప్రపంచంలో నమ్మి, విశ్వసించి ఆరాధించే దైవాలెవ్వరు పిలిచేవాని పిలుపును వినరు, సమాధానము ఇవ్వలేరు. వారు ఏరకమైన లాభాన్నిగాని, నష్టాన్నిగాని కల్గించలేరు. వారు సజీవులుకాదు నిర్జీవులు. మన దైవం దుఆలను ఆలకించే, కోరికలను తీర్చే సజీవ దైవము, ఆయన మన ప్రాణధమని కంటే ఎక్కువ దగ్గరగా ఉన్నాడు.

ఆయన మన దుఆలను ఇంతకు ముందు ఏవిధంగానైతే వినేవాడో అలాగే నేడు కూడా వింటున్నాడు. కావున అల్లాహ్‌ను తప్ప వేరెవ్వరిని అర్థించకపోవటమే దయామయుని దాసుల ముఖ్యలక్షణం అని తెల్పినాడు. వారి రాత్రులు సజ్దాహ్,ఖాయాముల్లో దుఆలు చేస్తూ గడుస్తాయి. వారు అల్లాహ్‌తో, ఆయన శిక్షనుండి రక్షణ కొరకు మరియు ఆయన దయను పొందేందుకై దుఆలు చేస్తూ, ఆయన్ను ప్రసన్నం చేసుకునేందుకై రాత్రింభవళు ఆరాధిస్తారు.

మన ప్రియ ప్రవక్త హ్రజత్ ముహమ్మద్ (స.అ.స), తన ఆచరన ద్వారా మనకు దుఆల ప్రాముఖ్యతను మరియు విశిష్టతను చాలా స్పష్టంగా తెల్పినారు. చిన్న, పెద్ద ప్రతి సందర్భంలోనూ, కూర్చున్నప్పుడు, నిల్చున్నప్పుడు ప్రతి చోట వారు తమ జాతికి దుఆలను నేర్పి, అల్లాహ్ తఅలాతో యాచించే పద్ధతులను తెల్పి, ఆయన ముందే సాష్టాంగాలు చేస్తూ ఉండాలని ఆదేశించారు. ప్రవక్త(స.అ.స) జీవితపు ప్రతీక్షణం దుఆలతోనే నిండి ఉన్నది. అల్లాహ్ తఅలా బద్ర్ యుద్ధంలో విజయాన్ని ప్రసాధిస్తానని తెల్పినప్పటికీ, వారు దుఆలు చేయడాన్ని వదలలేదు. వాస్తవానికి వారి(స.అ.స) దుఆల ఫలితంగానే ఇస్లాంకు అద్భుతమైన విజయం దక్కింది. హ్రజత్ మసిహ్ మౌఊద్ (అ.స) ఇలా తెల్పినారు;- "హ్రజత్ ముహమ్మద్ (స.అ.స) దుఆల ఫలితంగానే అరబ్‌లో ఇంతకు ముందు ఏకన్ను చూడని, ఏ చెవి వినని అద్భుతమైన విప్లవం వచ్చిది.

హ్రజత్ ముహమ్మద్(స.అ.స) దుఆలకు సంబంధించి, చేసిన ఉపదేశాల్లో కొన్నింటిని మీకు తెల్పుతాను, ప్రవక్త (స.అ.స) ఇలా తెల్పినారు;- మన అల్లాహ్ ప్రతి రాత్రి సమీప ఆకాశానికి దిగి వచ్చి, రాత్రి మూడవజాము మిగిలి ఉండగా ఇలా ప్రకటిస్తాడు "(నన్ను) పిలిచేవారెవరైనా ఉన్నారా? నేను వారికి సమాధానమిస్తాను! నన్ను ఎవరైన అడగండి నేను ఇస్తాను! ఎవరైన నన్ను క్షమాపణ కోరండి నేను వారిని క్షమిస్తాను"అని అంటాడు (హదీఖతుస్సలిహీన్- హదీసు నెం॥ 84)

ప్రవక్త(స.అ.స)ఇలా తెల్పినారు;- "మనిషి, సజ్దహ్‌లో ఉన్నప్పుడు అల్లాహ్ తఅలాకు అత్యంత సమీపంగా ఉంటాడు. కావున సజ్దహ్‌లో అత్యధికంగా దుఆలు చేయండి" (హదీఖతుస్సలిహీన్- హదీసు నెం॥ 85)

హ్రజత్ ముహమ్మద్ (స.అ.స) ఇలా తెల్పినారు;- "ఏ వ్యక్తైతే తాను ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అల్లాహ్ తఅలా తన దుఆలు స్వీకరించాలని భావిస్తాడో, వారు సు:ఖ, సంతోషాలతో ఉన్నప్పుడు అత్యధికంగా దుఆలు చేయండి" (హదీఖతుస్సలిహీన్- హదీసు నెం॥ 88)

హ్రజత్ ఉమర్ రజిఅల్లాహు తఅలా అనుహూ ఉల్లేఖనం ప్రకారం, ఉమ్రాహ్ కొరకు వెళ్ళేందుకై నేను ప్రవక్త(స)ను అనుమతి కోరగా, అనుమతిస్తూ ప్రవక్త (స.అ.స) ఇలా ఉపదేశించారు;- "ఓ నా సోదరా! నీ దుఆల్లో మమ్ముమర్చిపోకుము" హ్రజత్ ఉమర్ (ర) అంటారు, ప్రవక్త (స.అ.స) గారి ఈ మాటతో నాకు కలిగిన సంతోషం ముందు నాకు ప్రపంచ సంతోషాలన్ని తక్కువవే. (హదీఖతుస్సలిహీన్- హదీసు నెం॥ 88)

**గౌరవ శ్రోతలారా!** ఈ విధంగా మన ప్రియ ప్రవక్త (స.అ.స) స్వయంగా దుఆలు చేసి చూపించి, తన అనుచర సమాజానికి దుఆల యొక్క ముఖ్యోద్ధేశ్యాన్ని, ప్రాముఖ్యతను మరియు దాని శుభాలను వివరించారు. అయినప్పటికీ ఈ కాలంలో హ్రజత్ ముహమ్మద్ (స.అ.స) భవిష్యవాణి ప్రకారం ముసల్మానుల్లో అల్లాహ్ తలా, దుఆలపై భక్తి, విశ్వాసాలు సన్నగిల్లి, నిజమైన దైవం నుండి ప్రజలు దూరమవుతున్న ఈ సందర్భంలో అల్లాహ్ తాలా, ప్రియ ప్రవక్త (స.అ.స) యొక్క సత్యప్రేమి, దాసుడు ఈ కాలపు ఇమామ్ హ్రజత్ మసిహ్ మౌఊద్ (అ.స) దుఆ యొక్క ప్రాముఖ్యతను, విశిష్టతను వివరించి ముసల్మానులకు మళ్ళీ అల్లాహ్ తఅలా, దుఆలపై నిజమైన భయ, భక్తులను మరియు విశ్వాసాన్ని ఏర్పర్చి, దుఆల పట్ల శ్రద్ధను, ఆసక్తిని కల్పించారు. ప్రపంచం మర్చిపోయిన సత్య దైవాన్ని మళ్ళీ ప్రపంచానికి పరిచయం చేశారు.

**హ్రజత్ మసిహ్ మౌఊద్ అలైహిస్సలామ్ గారు దుఆల గురించి ఇలా తెల్పినారు:-** "అల్లాహ్ తఅలా ఖుర్ఆన్ గ్రంథాన్ని దుఆతో ప్రారంభించి దుఆపైనే ముగించినాడని గుర్తుంచుకోండి. ఎందుకంటే అల్లాహ్ కరుణ లేకుండా ఏ మానవుడు కూడా పవిత్రుడు కాలేడు. మరియు ఆయన సహాయ, సహాకారాలు లేకుండా సత్కార్యాలు చెయ్యడంలోనూ ప్రగితినీ సాధించలేడు. ఒక హదీసులో హ్రజత్ ముహమ్మద్ (స.అ.స) గారు ఇలా సెలవిచ్చారు:- "ఆయన జీవము ఇచ్చిన వాడు తప్ప, అందరూ నిర్జీవులే, ఆయన మార్గం చూపినవాడు తప్ప అందరూ అంధులే." సత్యం ఏమిటంటే!.. అల్లాహ్ అనుగ్రహం లభించనంత వరకు మానవుడు ప్రాపంచిక కోరికలు వదులుకోలేడు. ఆయన అనుగ్రహం కూడా దుఆలతోనే ప్రారంభమౌతుందని గ్రహించాలి.

దుఆ కేవలం నోటి వృధా మాటలని భావించకండి. దుఆ ఒక మరణం వంటిది, దాని తర్వాతే సత్య జీవము లభిస్తుంది. దుఆ ఒక ఆయస్కాంత గుణాన్ని కల్గి ఉండి, అది అనుగ్రహాన్ని మరియు కారుణ్యాన్ని తన వైపు ఆకర్షిస్తుంది." (మల్ఫూజాత్. సం॥ 5, పేజి: 399-400)

హ్రజత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహింసల్లం గారి దుఆల ప్రభావం, వాటి ద్వారా వారు (స.అ.స) తీసుకువచ్చిన విప్లవం గురించి ఈ కాలపు ఇమామ్ హకమ్ మరియు అదల్ స్థాయిలో ఇలా తెల్పినారు:- "అరేబియా ఎడారుల్లో ఒక విచిత్ర సంఘటణ జరిగింది. లక్షల మృతులు కొన్ని రోజుల్లోనే పునర్జీవాన్ని పొందారు. తరతరాల మార్గభ్రష్టులు దైవాంశ సంభూతులుగా మారినారు. మరియు కళ్ళు లేని అంధులు తిరిగి చూడగలిగినారు, మూగవారి నాలుకల నుండి దైవజ్ఞానం వెలువడింది. ప్రపంచంలో ఇలాంటి విప్లవాన్ని ఇంతవరకు ఏ కన్నూ చూడలేదు, ఏ చెవి వినలేదు. ఆ విచిత్రమేమిటో మీకు తెలుసా?. అది అల్లాహ్‌లో లీనమైపోయిన ఒక భక్తుని చీకటి దుఆలు. అవే ప్రపంచంలో ఒక విప్లవాన్ని తెచ్చాయి. మరియు ఈ నిరక్షరాస్యునికి, నిస్సహాయునికి అసాధ్యమనుకున్న చమత్కారాలను చేసి చూపినాయి. అల్లాహుమ్మ సల్లిఅలా ముహమ్మదిన్ వ ఆలి ముహమ్మదిన్........దుఆల ప్రభావం నీరు, నిప్పుల ప్రభావం కంటే కూడా అధికంగా ఉంటుందని, దుఆల్లో గల మహాద్భుత ప్రభావం బౌతిక ప్రపంచంలో ఇంకెక్కడ లేదని నేను నా స్వానుభవం ద్వారా గమనించాను" (రూహానీ ఖజాయిన్, సం॥:6, పేజీ:10-11)

**అపార దయామయుడు అడుగనదే ఇచ్చువాడు, పరమకారుణ్య మూర్తి అల్లాహ్ పేర.**

సయ్యద్‌నా హ్రజత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తఅలా బినస్రిహిల్ అజీజ్ దివిః 12-2-2016 నాటి జుమా ప్రసంగంలో జమాఅత్ అభివృద్ధి కొరకు, మరియు వ్యతిరేకుల దుష్టత్వము, దౌర్జన్యముల నుండి జమాఅత్ సభ్యులందరు రక్షించబడుటకు మరల జమాఅత్ సభ్యులకు దుఃఆల వైపు, ఆధ్యాత్మిక కార్యక్రమాల వైపు శ్రద్ధ చూపించుచు ఈ విధముగా పేర్కొనిరిః “ కొన్ని సం॥ల క్రితం జమాఅత్ సభ్యులకు ఉపవాసములు ఉండవలెనని నేను కూడ చెప్పితిని.... దీనిని ఆచరించువారు జమాఅత్‌లో ఇప్పటికి కొందరున్నారు. కనీసం మనమిప్పుడు 40 ఉపవాసములు వారానికొకటి చొప్పున అనగా ప్రత్యేకముగా 40 వారాల వరకు ఉపవాసము లుండవలెను. దుఆలు చేయుము, నఫిల్ నమాజులు చదువుము, దానములు చేయుము, ఎందుకనగా జమాఅత్‌లలో కొనసాగుచున్న స్థితులను బట్టి కొన్ని చోట్ల చాలా కఠినత్వము వచ్చుచున్నది. ఏవిధముగా పిల్లవాడు రోధించినప్పుడు తల్లి ఛాతిలో పాలు వచ్చినట్లే మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో రోధించినప్పుడు ఆకాశము నుండి మన పోషకుని సహాయము అవతరించును. ఇన్షాఅల్లాహ్. మన మార్గములో గల అవరోధములు, కష్టములు దూరమగును. గతములో కూడ దూరమైనవి, ఇప్పుడు కూడ ఇన్షాఅల్లాహ్ దూరమగును.” కావున జమాఅత్ సభ్యులు ఈ క్రింది దు:ఆలను పటించగలరని కోరడమైనది.

1, **ప్రతి వారం ఒక నఫిలి ఉపవాస వ్రతాన్ని పాటించిలి. దీని కొరకు స్థానికముగా వారములో ఏదైన ఒక రోజును గ్రామస్థులు లేదా పట్టణస్థులు నిర్ణయించుకోవాలి.**

**2,** ప్రతి రోజు రెండు రకాతుల నఫిలి నమాజ్‌ను సలుపవలెయును. **ఈ నఫిలి నమాజ్‌ను నమాజే జొహర్ తరువాత, లేదా నమాజే ఇషా తరువాత నుండి నమాజ్ ఫజర్ వరకు ఈ నమాజ్‌ను సలుపవచ్చును.**

3, **బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం. అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మానిర్రహీం. మాలికి యౌమిద్దీన్. ఇయ్యాక నాబుదు, వ ఇయ్యాక నస్తయీన్. ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ, సిరాతల్లజీన అన్‌అమ్‌త అలైహిం, ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాలీన్. (ఆమీన్ )**

**అనువాదము:** అపార దయామయుడు అడుగనిదే ఇచ్చువాడు పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేర, ఆ సకల లోకాల సంరక్షకునికే సకల సంకీర్తనలు. అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి. అంతిమ దినమున జరుగు ధర్మ నిర్ణయమునకు అధినేత. మేము నిన్నే ఆరాధింతుము. మేము నీ సహాయమునే అర్థింతుము. మమ్ము సత్పధమున నడిపించుము. నీ అనుగ్రహమునకు పాత్రులైన వారు ప్రవర్తించు మార్గమునందును, నీనిరాకరణమునకు గురి కాని వారి మార్గమునందును, సత్పధమును వదలనివారి మార్గము నందును మమ్ము నడిపింపుము.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు)**

4, **రబ్బనా అఫ్‌రిఘ్ అలైనా సబ్‌రన్ వ సబ్బిత్ అక్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (అల్ బఖరహ్ 251)**

అనువాదము: ఓ మా ప్రభువా! మాపై సర్వక్షమాశక్తిని వర్షింపుము. (యుద్ద రంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము. **(ప్రతి రోజు సమారు 11 పర్యాయములు )**

**5, రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్‌హదైతనా వ హబ్‌లనా మిల్లదున్‌కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ ( ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు)**

**6, అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుఋవుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము. **(ప్రతి రోజు 11 పర్యాయములు )**

**7, అస్తఘ్ ఫిరుల్లాహ రబ్బీ మిన్‌కుల్లి జన్‌బిన్ వ అతూబు ఇలైహి.**

అనువాదము: నా పాపముల క్షమాపణ కొరకు అల్లాహ్‌ను యాచింతును. అతడు నా ప్రభువు! అతని వైపే నేను మోకరిల్లుతును.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు )**

**8, సుబ్‌హానల్లాహి వబిహందిహీ, సుబహానల్లాహిల్ అజీమ్. అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వ ఆలె ముహమ్మద్.**

అనువాదము: అల్లాహ్ తాలా తన ప్రశంసలతో పవిత్రుడు. పవిత్రుడు మరియు చాలా గొప్పవాడు. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు అతని సంతానముపై తమ అనుగ్రహమును అవతరింప జేయుము.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు )**

**9, అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్‌తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రాహీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు )**

**10, రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బి ఫ ఆఫిజ్‌ని,వన్‌సుర్‌ని, వర్ హమ్‌ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

**11, రబ్బనా అఘ్‌ఫిర్‌లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్.**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహన అవకతవకలను క్షమించుము. ( యుద్దరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము.అవిశ్వాసులతో వేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**12, యా రబ్బి ఫస్‌మఅ దుఅయీ వ మజ్జిక్ ఆదాఅక వ ఆదాయీ, వఅన్‌జుజ్ వాదక, వ అన్‌సుర్ అబ్దక, వ అరినా అయ్యామకా, వ షహ్హిర్‌లనా హుసామక, వలా తజర్ మినల్ కాఫిరీన షరీరా.**

అనువాదము: ఓ నా ప్రభువా! నీవు నా ప్రార్ధనలను ఆలకించుము.మరియు నీ శత్రువులను, నా శత్రువులను తూనతుకలు చేయుము.మరియు నీ వాగ్దానమును పూర్తిచేయుము. నీ భక్తులకు సహాయమును నొసంగుము. మాకు మా (శుభప్రదమైన) దినములను తిలకింపజేయుము, మా కొరకు నీవు ఖడ్గము చేత భూనుము. ధిక్కరించు వారిలో ఏ ఒక్క దుష్టిడిని వదలకుము.

హుజూరు గారి ఆదేశము మెరకు తెలుగు బదర్ అరబ్బి ఉచ్చరణ తెలియని వారి కొరకు తెలుగు ఉచ్చరణలో అరబ్బిపదములను, వాటి అనువాదమును ప్రచురించుచున్నది. కావున అహ్మదీయులందరు ఈ సదావకాశమును వినియోగించుకొనుచు, హుజూరు గారి ఆదేశము ప్రకారము ప్రతేక శ్రద్ధతో అసంఖ్యాకముగా ఈ దు:ఆలను పఠించుచు అహ్మదియ్యత్ అభివృద్ధిలో భాగస్వాములు కాగలరని కోరుకొనుచున్నాము................

**సహ్రీ ప్రాముఖ్యత:-**

ఉపావాసం ఉండే సంకల్పముతో ఉషోదయానికి పూర్వం తీసుకునే అన్నపానీయాలనే సహ్రీ అంటారు. సహ్రీ భుజించడం సున్నత్ (సాంప్రదాయం). మహా ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లం స్వయముగా సహ్రీని భుజించేవారు. తమ అనుచరులను కూడ సహ్రీ భుజించాలని తాకీదు చేసేవారు. వారు (స) ఇలా ప్రవచించారు.

" మనం సహ్రీని భుజిస్తాం. ఇతర గ్రంథగ్రస్థులు (యూదులు, క్రైస్తవులు) సహ్రీని భుజించరు. ఇదే మనకు వారికి మధ్య ఉన్న వ్యత్యాసం."

**మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు:**

"సహ్రీని భుజించండి, సహ్రీ భుజించడంలో ఎంతో శుభం గలదు." (ముస్లిం)

" రాత్రి వేళ ప్రార్థనల కోసం పగటి నిద్ర ద్వారా శక్తి పొందండి. పగటి వేళ రోజా పాటించుటకు సహ్రీని భుజించండి. "

(ఇబ్నేమాజా)

**సహ్రీ భుజించు సమయం:-**

సహ్రీ ఆలస్యముగా తినడం సున్నత్. ఇక్కడ ఆలస్యముగా అనగా ఉషోదయానికి కొన్ని నిమిషాలు ముందుగా అని అర్థం. కొందరు అర్థ రాత్రికే, మరి కొందరు ఉషోదయానికి చాలా సమయం ముందే సహ్రీ తినడం ముగిస్తారు. ఇది మంచి పద్ధతి కాదు. సహ్రీ వేళ మరి కొన్ని క్షణాలలో పూర్తి అవుతుందని భావించిన వేళ సహ్రీ తినడం పూర్తి చేయాలి. ఇలా ఆలస్యముగా భుజించడమే పుణ్యప్రదమైనది.

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " హజ్రత్ జైద్ బిన్ సాబిత్ ఇలా తెల్పిరి. మేము దైవ ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లంతో సహ్రీ భుజించాము. ఆ తరువాత వెంటనే హుజూర్ (స) ఫజర్ నమాజ్ కోసం లేచి నిలబడిరి."

మరల హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " నేను జైద్ బిన్ సాబిత్‌ని ఉద్దేశించి సహ్రీకి, ఫజర్ అజాన్‌కు మధ్య ఎంత సమయం ఉండేది?. అని ప్రశ్నించాను. అందుకు జైద్ కేవలం ఐదు పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను పఠించే సమయం ఉండి ఉంటుంది అని సమాధానం ఇచ్చిరి."

ఇక్కడ గమణించవలసిన విషయం ఏమిటనగా 5 పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను పఠించుటకు అధికముగా 5 నుండి 7 నిమిషాలు పట్టవచ్చును. కావున దీనిని బట్టి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహ్రీని ఎంత ఆలస్యముగా భుజించేవారో తెలుస్తుంది. కావున ఫజర్ అజాన్‌కు 5 నుండి 10 నిమిషాల ముందు వరకు సహ్రీని భుజించ వచ్చును.

**నియ్యత్:- (సంకల్పం)**

ఉపవాసము పాటించుటకు నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం కూడ తప్పనిసరి. ఉపవాస సంకల్పం రాత్రివేళ యందు లేదా సహ్రీ భుజించిన తరువాత అయినా చేసుకొచ్చును.

నియ్యత్ (సంకల్ప దుఆ) పదాలు ఈ విధముగా గలవు. **"నవ అయితు అన్ అసూము ఘదన్ లిల్లాహి తఆలా మిన్ సౌమి రమజాన్."** లేదా **" నవఅయితు బి సౌమిన్ ఘదన్ "** అని కూడ ఉచ్చరించవచ్చును.

కొన్ని సందర్భాలలో అనివార్య కారణాల వలన తెల్లవారు జామున పెందలాడ నిద్ర నుండి లేవలేకపోయినచో సహ్రీ భుజించలేదు కదా అని ఉపవాసంను మానుకోకూడదు. శక్తి ఉన్నచో నియ్యత్‌ను పఠించి ఆ రోజునాటి ఉపవాస దీక్షను పూర్తి చేయవచ్చును. లేదా ఆలస్యముగా తెల్లవారిన తరువాత లేచినందున ఒక గ్లాసు మంచి నీటిని లేదా పాలు త్రాగి నియ్యత్ పఠించి ఉపవాసమును పూర్తి చేయవచ్చును. అంతేగాని ఆరోజు ఉపవాసంను వదిలి వేయడం పాపమవుతుంది.

**ఇఫ్తార్:- (ఉపవాస విరమణ)**

కొందరు ఇఫ్తార్‌ను చాలా ఆలస్యముగా చేస్తుంటారు. ఇది మంచి పద్ధతికాదు. నిర్ణయిత సమయంలో ఇఫ్తారు చేయడం మంచి పద్ధతి. ఇఫ్తార్ ఖర్జూర పండ్లతో చేయడం సున్నత్. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించనిచో నీళ్ళతో గాని, పాలతో గాని అతి సులువుగా లభించు పదార్థముతో గాని ఇఫ్తార్ చేయవచ్చును. అంతేగాని ఇతర పదార్థాలతో ఇఫ్తారు చేసినచో భక్తి పరాయణకు అనువైనది కాదని భావించకూడదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర పండ్లతో, మంచినీటితో ఇఫ్తార్ చేయమని తమ అనుచరులకు తాకీదు చేయడం కూడ వాస్తవమే. ఇందుకు కారణం అరబ్ దేశంలో ప్రతి ఇంటా ఖర్జూర పండ్లు సులభముగా లభించే అవకాశమున్నది. ఆపై అరబ్బులకు ఇది ఎంతో ఇష్టమైన అహారం.

ఇఫార్ చేయించడం కూడ పుణ్యకార్యమే. ఒక్క ఖర్జూర పండుతో ఇఫ్తార్ చేయించినను అది ఎంతో పుణ్యప్రదం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు:

" ఉపవాసికి ఇఫ్తార్ చేయించడం అని లేదా ముజాహిద్‌కు జిహాద్ సామాగ్రినివ్వడం గాని చేసిన వ్యక్తికి ఉపాసకుడికి, ముజాహిద్‌కు లభించేటంత పుణ్యఫలం లభిస్తుంది. "

**ఇఫ్తార్ దుఆ:**

ఇఫ్తార్ చేసే ముందు ఈ దుఆ పఠించాలి.

**" అల్లాహుమ్మ లకసుము వ అలా రిజ్ఖిక అఫ్తర్తు."** (అబూదావూద్)

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ ప్రసన్నత కోసమే ఉపవాసమును పాటించాను. నీవు అనుగ్రహించిన ఆహారంతోనే ఉపవాసం విరమిస్తున్నాను.

**ఉపవాసాన్ని భంగపర్చే విషయాలు:-**

1, అనవసరముగా నోటిలో ఉమ్మిని పోగుచేసి మింగడం.

2,వజూ సందర్భములో పుక్కిలించేటప్పుడు గాని, ముక్కులోకి నీరు ఎక్కించేటప్పుడు గాని నిర్లక్ష్యముగా వ్యవహరించటం.

3, పదే పదే ఆందోళన చెందం, కంగారు పడడం, భయపడడం.

4, పళ్ళపొడితో లేదా బొగ్గుతో పళ్ళు తోముకోవడం.

**ఉపవాసాన్ని భంగపర్చని విషయాలు:-**

1, ఉపవాస స్థితిలో మరచిపోయి ఏదైనా తినడం, త్రాగడం చేసినకూడ ఎలాంటి భంగం వాటిల్లదు.

2, పగటి పూట నిద్రించినప్పుడు స్నాము చేయవలసిన పరిస్థితి ఏర్పడడం (స్వప్న స్ఖలనం కావడం).

3, కళ్ళకు సుర్మా లేదా కాటుక పెట్టుకోవడం, తలకు నూనే రాసుకోవడం, సుగంధ పరిమళాల వాసన చూడడం, శరీరాన్ని మాలిష్ చేయడం మొ॥నవి.

4, ఉమ్మినీటిని, కఫాన్ని (తెమడం) మింగడం.

5, ఈగ గాని , దోమగాని, దుమ్ము కణాలు గాని నోటిలోకి వస్తే అప్రయత్నముగా మింగి వేయడం, అలాగే చుట్టా, బీడీ సిగరేట్‌పొగ లేదా మరేదైనా పొగ గొంతులో దిగిపోవడం.

6, చెవిలో నూనేగాని, నీరుగాని దానంతటది పోవడం.

7, అప్రయత్నంగా వాంతి కావడం.

8, పళ్ళుతోము పుల్ల వాడటం వలన.

9, తీవ్రమైన ఎండ తాకిడికి తట్టుకోలేక నోటితో పుక్కిలించడం, ముఖం కడుక్కోవడం, స్నానం చేయడం, తడి గుడ్డను కప్పుకోవడం.

10, ఎవరినైన ముద్దు పెట్టుకోవడం వలన గాని ఉపవాసానికి ఎలాంటి భంగము వాటిల్లదు.

**ఎలాంటి పరిస్థితులలో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును:-**

కొన్ని సందర్భాలలో ఊహించని పరిణామాలు ఏర్పడుతుంటాయి. మానవుడు ఆరోగ్యవంతునిగానే ఉన్నాను కదా అని ఉపవాస దీక్షను ప్రారంభించడం జరుగుతుంది. కాని ఊహించని పరిణామాల వలన, వారి ఆరోగ్యరీత్య ఎదురయ్యే సమస్యల కారణముగా తప్పని పరిస్థితులలో ఉపవాసంను భంగం చేయవలసి ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని విషయాలు మీ ముందు ప్రస్తావించడం జరుగుతుంది.

1, అకస్మాత్తుగా మూర్ఛవ్యాది గాని లేదా దురదృష్టవశాత్తు ఏదేని ప్రమాదం వాటిల్లినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

2, ఉపవాస దాటికి తట్టుకోలేక విపరీతంగా నీరసించిపోయినచో అన్నపానీయాలు సేవించకపోతే ప్రాణమే పోతుందన్నంతగా తీవ్రమైన ఆకలి దప్పికలు ఏర్పడినప్పుడు భంగం చేయవచ్చును.

3, ఎవరికైనా పాముగాని, మరేదైనా విషపురుగు కాటు వేసినచో తక్షణమే మందువాడవలసిన పరిస్థితి ఏర్పడినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

4, ఉపవాస సమయంలో నెలసరి వచ్చినప్పుడు.

తరువాత రోజులలో భంగపర్చిన ఉపవాస దినములను పూర్తిచేసి ఉపవాస వ్రతమును పూర్తి చేయాలి.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 04 - APR - 2024 Issue No - 14

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

**బాలలకు విద్యా బుద్ధులు నేర్పించు మార్గములు.**

**బాల్యం నుండే పిల్లలకు గౌరవ మర్యాదలను నేర్పించవలెను.**

---

## హజ్రత్ మిర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ ఖలీఫాతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్‌హు గారి సూచనలు, సలహాలు

**(గత సంచిక తరువాత)**

(16) పిల్లలలో మొండి వైఖరి కలుగకుండా తగిన జాగ్రతలు తీసుకోవాలి. ఒకవేళ పిల్లవాడు ఏదేని విషయంలో పట్టువీడనిచో వారిని మరొక పనిలో నిమగ్నం చేయడమే అందుకు సరైన వైద్యం. ఆ పట్టింపుకు గల కారణాలేమిటో తెలుసుకొని దానిని పరిష్కరించడమే ఉత్తమ మార్గము.

(17) పిల్లలతో మీరు అనే పదాన్ని ఉపయోగించుతూ సంభాషించాలి. ఎందుకనగా పిల్లలు అనుసరించడంలో చాలా ముందుంటారు. ఒకవేళ వారితో నీవు అనే పదమును ఉపయోగిస్తూ సంభాషించినచో వారు కూడ మిమ్ములను నీవు అనే సంభాషించెదరు.

(18) పిల్లల ముందు అబద్దం, గర్వం, నిందించడం చేయకూడదు. ఎందుకనగా వారు కూడ ఇలాంటి వాటిని నేర్చుకుంటారు. సాధారణముగా తల్లిదండ్రులే పిల్లలకు అబద్ధం పలకడం నేర్పిస్తుంటారు. తల్లి పిల్లల ముందు ఏదో ఒక పని చేస్తుంది. కాని తండ్రి ప్రశ్నించినప్పుడు నేను ఆ పని చేయలేదని సమాధానం ఇస్తుంది. దీని ద్వార పిల్లలు కూడ అబద్ధం పలుకుతుంటారు. అంటే పిల్లలు లేని సమయంలో అబద్ధం ఆడమని నేను తెలుపడం లేదు. ఇలాంటి లోపాల నుండి మీరు తప్పించుకోలేనప్పుడు కనీసం పిల్లల ముందైనా ఈ అలవాటును వీడుటకు ప్రయత్నించగలరు. ఈ విధముగా ఈ వ్యాధిని రాబోవు తరం వారిలో ప్రవహించకుండా తగు జాగ్రతలు తీసుకొనుము.

(19) పిల్లలను అన్ని రకాల మత్తు పదార్థాల నుండి దూరముంచ వలెను. మత్తు పదార్థాల వలన పిల్లల అంగములు బలహీనత చెందును. దీని వలన అబద్దమాడు అలవాటు కూడ అలవర్చుకుంటుంది. మత్తును సేవించు వారు గ్రుడ్డిగా ఇతరులను నమ్ముతారు. ఒక వ్యక్తి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్(ర) గారి బందువు. ఒకసారి ఒక బాలుడిని తీసుక వచ్చి, పరిచయం చేస్తూ, ఇతన్ని కూడ నేను నా వలే తీర్చిదిద్దెదనని తెలుపసాగెను. అతడు మత్తు సేవించుతాడు, అతనికి ధర్మముతో ఎలాంటి అనుబంధము లేదు. అందుకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) నీవు చెడిపోయావు, అతనిని ఎందుకు చెడగొట్టాలని నిర్ణయించుకున్నావని మందలించిరి. అయినా కూడ అతడు వినలేదు. మరొక సమయంలో ప్రథమ ఖలీఫా (ర) గారు ఆ బాలుడిని తన వద్దకు పిలుచుకొని, అతని వెంట ఎందుకు తిరుగుచున్నావు;, నీకు ఎందుకు బుద్ధి లేదు. ఏదైనా పని చూసుకోవచ్చును కదా! అని నచ్చజెప్పగా, ఆ బాలుడు అతనిని వీడి వెళ్ళిపోయెను. కాని కొన్ని రోజుల తరువాత ఆ వ్యక్తి మరో బాలుడిని తీసుకొని వచ్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) తో ఇప్పుడు ఇతనిని చెడగొట్టి చూడు? అని అడిగెను. ఆ వ్యక్తి నుండి బాలుడిని దూరం చేయడమే అతని దృష్టిలో చెడగొట్టడం. అందుకు ఖలీఫా గారు నా వద్ద డబ్బు తీసుకొని వెళ్ళి ఏదేని పని చేసుకొమ్మని ఆ బాలుడికి పదే పదే నచ్చజెప్పెను, అయినా కూడ ఆ బాలుడు వినలేదు. చివరికి హుజూర్ గారే ఆ వ్యక్తితో ఇతనికి నీవు ఏమి నేర్పించావు?, ఎందుకు నిన్ను వదలి వెళ్ళడం లేదని ప్రశ్నించగా! ఆ వ్యక్తి నేను అతనికి మత్తు పదార్థామును అలవాటు చేసినాను. అందుకే అతనిలో బలహీనత ఏర్పడినది. కావున అతడు నన్ను వదిలి వెళ్ళలేదని సమాధానం ఇచ్చెను. మొత్తానికి మత్తు వలన బుద్ధి మందగించి పోతుంది.

అబద్ధం అన్నింటికన్న భయంకరమైన వ్యాధి. ఎందుకనగా అది చాలా సూక్ష్మ మార్గాల ద్వారా జనిస్తుంది. ఈ వ్యాధి నుండి ప్రత్యేకించి పిల్లలను దూరముగా ఉంచాలి. కొన్ని కారణాల వలన కూడ ఈ వ్యాధి పిల్లలలో స్వయంగా జనిస్తుంది. ఉదా॥ పిల్లలకు మేధ శక్తి చాలా ఎక్కువగా ఉంటుంది. ఏదేని విషయమును విన్నవెంటనే దానిని పోలిన విషయమును కూడ తయారు చేస్తారు. మా సోదరి బాల్యంలో ప్రతి రోజు ఒక పెద్ద కలను మాకు వినిపించేది. ప్రతి రోజు ఇంత పెద్ద కలలు ఏవిధముగా వచ్చేవని మేము ఆశ్చర్యపోయే వారము. చివరికి మా సోదరి నిద్రకు ఉపక్రమించే ముందు ఆలోచించుకునే ప్రతి ఆలోచనను కలగా భావించి మాకు వినిపించేది. అనగా పిల్లలు ఆలోచించిన విధముగానే వారికి కలలు వచ్చును. అదే విధముగా వారిలో అబద్ధం అలవర్చుకపోవును. అందుకే ఆలోచనలు వేరు , వాస్తవము వేరని పిల్లలకు నచ్చజెప్పవలెను. ఉహాగానాల వాస్తవికతను పిల్లలకు తెల్పినచో వారు అబద్ధం నుండి కూడ బయట పడుదురు.

(20) పిల్లలను ఒంటరిగా వదిలి వేయకూడదు, ఒంటరిగా ఆడు కోనివ్వ రాదు. అదే విధముగా నగ్నంగా ఉంచకూడదు.

(21) తమ తప్పులను వెంటనే ఒప్పుకొను విధముగా పిల్లలకు శిక్షణ నివ్వాలి. అందుకు ఈ క్రింది మార్గాలను అనుసరించాలి. (1) వారి ముందు తమ తప్పులను కప్పి పుచ్చుకోరాదు. (2) ఒకవేళ పిల్లలతో ఏదేని పొరపాటు జరిగినచో వారు ఏదో పెద్ద మొత్తములో నష్టపోయినట్లు వారిలో భావన కల్గే విధముగా వారి పట్ల సానుభూతిని చూపించాలి. అంతేగాకా ఆ పొరపాటు వలన ఇంత పెద్ద నష్టము వాటిల్లినదని వారికి నచ్చజెప్పాలి. (3) ఇక ముందు పిల్లలు ఇలాంటి పొరపాట్లు చేయకుండా ఉండుటకు తగు ముందు జాగ్రత్తలు తీసుకొనుచూ వారితో ఎంత ఆప్యాయతగా సంభాషించ వలెననగా, తన తప్పిదము వలన తన తల్లి దండ్రులు ఎంతగానో బాధపడుచున్నారనే భావన వారిలో కల్గవలెను. ఉదా॥ జరిగిన నష్టానికి పిల్లల ముందే నష్టపరిహారం చెల్లించినచో నష్టము వలన మంచి జరుగదనే ఆలోచన పిల్లలకు కల్గుతుంది. పరిహార సిద్ధాంతము చాలా చెడ్డది. కాని పిల్లలకు అవగాహన కల్పించుటకు ఇదొక ఉత్తమ మార్గము.(4) పిల్లలను వేరుగా తీసుకెళ్ళి మందలించ వలెను.

(22) పిల్లలను కొంత ధనానికి యజమానులను చేయాలి. ఫలితముగా వారిలో ఈ క్రింది లక్షణాలు మెరుగు దిద్దుకొనును. (1) సద్ఖా చెల్లించు అలవాటు. (2) పొదపు. (3) బందువులకు సహాయ పడడం. ఉదా॥ పిల్లల వద్ద మూడు రూపాయలు ఉన్నచో ఒక రూపాయితో ఏదైన తినుబండారములు కొనుగోలు చేసి అందరితో కలసి తినుము, రెండవ రూపాయితో ఏదేని ఆట వస్తువు కొనుగోలు చేసి ఆడుకొమ్ము, మూడవ రూపాయితో సద్ఖా ఇవ్వుమని నేర్పించాలి.

(23) అదే విధముగా పిల్లల వద్ద ఉమ్మడి వస్తువులు కూడ ఉంచాలి. ఉదా॥ ఏదేని ఒక ఆట వస్తువును అందరికి ఉమ్మడి ఆస్థిగా వారికి ఇస్తూ, దీనితో మీ అందరు ఆడుకోవాలి, దీనిని చెడగొట్ట కూడదని వారికి నేర్పించాలి.

(24) పిల్లలకు గౌరవ మర్యాదలు నేర్పించాలి.

(25) పిల్లలతో వ్యాయామం చేయిస్తూ, వారిని ఆరోగ్యముగా ఉంచుటకు ప్రయత్నించాలి. ఎందుకనగా ఈ అలవాటు ధార్మిక వృద్ధికి, మనో సంస్కరణకు ఎంతో దోహద పడును.

**(మిన్‌హాజ్ తాలిబైన్, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 9, పుట 200–207)**

**నూరుల్ ఇస్లాం శాఖ:**

---

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz